# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LGTV

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,104 | పేజీలు -12 | మంగళవారం - 10 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం
## కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు



రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదన్న కేటీఆర్

కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక

రెండేళ్ల తర్వాత పాతాళంలో దాక్కున్నా ఊరుకునేదని వ్యాఖ్య

హైదరాబాద్: అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే 'లాగులో తొండలు విడిచిపెడుతా', మిగతా..2లో



2లో

## 'అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి'

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే
- 'ప్రతి నెల 1వ తారీఖున ఉద్యోగుల జీతాలు జమ చేస్తున్నాం
- ఉద్యోగుల సంక్షేమానికి కోటి రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తాం
- మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాం

# మోదీ కచ్చితంగా బడాబాయే..

## టీన్యూస్ జర్నలిస్టు ముఖంలో కేసీఆర్‌ను చూడలేను కదా

- ఆయన దేశానికి ప్రధానమంత్రి కాబట్టి బడాబాయే అన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం
- ఈగిల్ టీమ్‌కు చెప్పవలసి వస్తుందేమోనన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి కాబట్టి ఆయన కచ్చితంగా బడాబాయినే అని, ముఖ్యమంత్రి చోటాబాయి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని బడాబాయి అన్నారు కదా అని ఒక మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి స్పందించారు. ప్రధాని కాబట్టి ఆయన బడాబాయే అని చెప్పారు. ఇంగ్లీష్‌లో బిగ్ బ్రదర్ అంటారని, మిగతా..2లో



## పల్లెపండుగకు రూ.2,500 కోట్లు,
## అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు

- అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దు
- క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందే
- నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదు
- అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయి
- అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలి

అమరావతి: క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచించారు. మిగతా..2లో

## మున్సిపల్ ఎన్నికలకు..
## మోదీకి ఏం సంబంధం?

మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు

భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలి

12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా?

'పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ



హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు మిగతా..2లో

## పదేళ్లలో చంద్రుడిపై నగరం..
## స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన



2లో

పదేళ్లలోపు చంద్రుడిపై నగరం నిర్మిస్తామన్న ఎలాన్ మస్క్

అంగారకుడి కంటే చంద్రుడిపై నగర నిర్మాణానికే తొలి ప్రాధాన్యం

## స్వయం సహాయక సంఘాల కోసం
## 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్

### ఉత్పత్తులకు బ్రాండింగ్, నాణ్యతే ముఖ్యం

- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం
- రూ.300 కోట్లతో ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన




అమరావతి: రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు. ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన మిగతా..2లో

## హాంకాంగ్ మీడియా టైకూన్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష

### జాతీయ భద్రతా చట్టం కింద కోర్టు సంచలన తీర్పు



2లో

విదేశీ శక్తులతో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలపై దోషిగా నిర్ధారణ

ఇది అత్యంత కఠినమైన, క్రూరమైన శిక్ష అని కుటుంబ సభ్యుల ఆవేదన

## విజయానికి క్రమశిక్షణే పునాది
## విద్యార్థులకు ప్రధాని స్పష్టీకరణ



2లో

'పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు

వికసిత భారత్ గురించి విద్యార్థులు

## సూపర్ సిక్స్ సూపర్ హిట్.. అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం




2లో

- గత 19 నెలల పాలనపై మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని వ్యాఖ్య
- తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ పథకాల ప్రగతిపై వివరణ
- పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు కచ్చితంగా అవసరమని స్పష్టీకరణ

# గత ప్రభుత్వ అప్పుల వల్ల
# అధిక వడ్డీలు చెల్లిస్తున్నారు

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం

- ★ క్షేత్రస్థాయిలో పర్యటించండి... విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు: సీఎం చంద్రబాబు
- ★ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై కీలక వ్యాఖ్యలు... అధికారులదే బాధ్యత అని హెచ్చరిక
- ★ క్షేత్రస్థాయిలో పర్యటించి పాలన అమలును పరిశీలించాలని మంత్రులకు సూచన
- ★ త్వరలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకురానున్నట్లు ప్రకటన




అమరావతి: వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలైతే సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులనే బాధ్యుల్ని చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరించారు. మిగతా..2లో

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం



- రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల సైలెంట్ పిరియడ్ అమల్లోకి వచ్చింది
- ఈ నేపథ్యంలో మైకులు మూగబోయాయి. ర్యాలీలు, సభలు నిలిచిపోయాయి
- ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచారం జరగకుండా ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు
- ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల సైలెంట్ పిరియడ్ అమల్లోకి మిగతా..2లో

### విజయానికి క్రమశిక్షణే పునాది
## విద్యార్థులకు ప్రధాని స్పష్టీకరణ

ఢిల్లీ: 10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే 'వికసిత భారత్' నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ 'పరీక్షా పే చర్చ 2026' రెండో ఎపిసోడ్‌లో భాగంగా ఆయన దేశవ్యాప్తంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి దోహదపడాలనే విద్యార్థుల ఆకాంక్షను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాల పౌరులలో ఉండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. "ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా తినడం అలవాటు చేసుకోండి. ఇలా దేశంలోని ప్రతి ఒక్కరూ చేస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించండి. ఇలాంటి చిన్న పనులే బాధ్యతాయుతమైన భారత నిర్మాణానికి పునాదులు వేస్తాయి" అని మోదీ విద్యార్థులకు వివరించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి చిన్న విషయాలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని తెలిపారు. స్ఫూర్తి, ప్రేరణ వంటివి విజయానికి కేవలం అదనపు హంగులు మాత్రమేనని, కానీ క్రమశిక్షణే దానికి అసలైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషం. పరీక్షల ఒత్తిడిని తగ్గించడంతో పాటు దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్..
## అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం

అమరావతి: ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. గత 19 నెలల ప్రభుత్వ పాలన, పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, గడిచిన 19 నెల్లలో రాష్ట్రాన్ని అగాథం, అంధకారం నుంచి బయటపడేశామని, కుప్పకూలిన వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే తొలి ప్రాధాన్యమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని ముఖ్యమంత్రి తెలిపారు. 'తల్లికి వందనం' ద్వారా తల్లుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.10 వేల కోట్లు జమ చేశామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న 'స్త్రీశక్తి' పథకం ద్వారా రాష్ట్రంలో మహిళల మొబిలిటీ పెరిగిందని, ఇప్పటివరకు 4.29 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని వివరించారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న బస్సుల ఆక్యుపెన్సీ కూడా గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతులకు రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. వీటితో పాటు 'దీపం 2.0' ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలెండర్లు, 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల ద్వారా రూ.58 వేల కోట్ల ఆర్థిక చేయూత అందించినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, డిమాండ్‌కు అనుగుణంగా పంటలు పండించేలా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామని చంద్రబాబు అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా, కోస్తా తీరాన్ని ఆక్వా కల్చర్‌లో అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఒకవేళ దురదృష్టవశాత్తు ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడితే, ఆ కుటుంబాలను ఆదుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం ద్వారా నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటున్నామని, ప్రతీ మూడు నెలలకోసారి పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌చార్జ్ మంత్రులు కూడా ఇదే వేగంతో క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. "సంక్షేమ పథకాలు అవసరమా అనే చర్చ సరికాదు. పేదలను ఆదుకోవడానికి సంక్షేమ పథకాలు కచ్చితంగా అవసరమే" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## హాంకాంగ్ మీడియా టైకూన్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష

ఢిల్లీ: హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య ఉద్యమానికి మద్దతుగా నిలిచిన మీడియా దిగ్గజం, 'యాపిల్ డైలీ' పత్రిక వ్యవస్థాపకుడు జిమ్మీ లాయ్‌కు స్థానిక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 78 ఏళ్ల జిమ్మీ లాయ్‌పై జాతీయ భద్రతా చట్టం కింద ఈ తీర్పు వెలువడింది. హాంకాంగ్‌లో ఈ చట్టం కింద విధించిన అత్యంత కఠినమైన శిక్ష ఇదే కావడం గమనార్హం. విదేశీ శక్తులతో కుమ్మక్కై చైనా, హాంకాంగ్‌లపై ఆంక్షలు విధించేలా కుట్ర పన్నారని, దేశద్రోహపూరిత కథనాలను ప్రచురించారని జిమ్మీ లాయ్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఈ ఆరోపణలపై విచారణ జరిపిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆయనను దోషిగా నిర్ధారించింది. 2019 నాటి ప్రజాస్వామ్య అనుకూల నిరసనల తర్వాత ఈ కుట్రలకు జిమ్మీ లాయ్ "మాస్టర్‌మైండ్"గా వ్యవహరించారని కోర్టు పేర్కొంది. 2020లో బీజింగ్ ప్రభుత్వం హాంకాంగ్‌లో వివాదాస్పద జాతీయ భద్రతా చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం కిందనే జిమ్మీ లాయ్‌ను అరెస్టు చేసి విచారించారు. మరో కేసులో గత రెండేళ్ల నుంచి ఆయన జైలు శిక్ష అనుభవిస్తుండడంతో, ఈ తాజా తీర్పుతో ఆయన మరో 18 ఏళ్లు జైల్లోనే గడపాల్సి ఉంటుందని జడ్జి పేర్కొన్నారు. ఈ తీర్పుపై జిమ్మీ లాయ్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత కఠోరమైన, క్రూరమైన శిక్ష అని ఆయన కుమారుడు సెబాస్టియన్ అన్నారు. "ఈ వయసులో ఈ శిక్ష ఆయన ప్రాణాలకు ముప్పు" అని పేర్కొన్నారు. తన తండ్రి ఆరోగ్యం క్షీణిస్తోందని, ఈ శిక్షతో ఆయన జైల్లోనే అమరుడవుతారని కుమార్తె ఆవేదన వ్యక్తం చేశారు.

## పదేళ్లలో చంద్రుడిపై నగరం..
## స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన

ఢిల్లీ: టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మరో సంచలన ప్రకటన చేశారు. అంగారకుడిపై మానవ ఆవాసాల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్న ఆయన ఇప్పుడు తన ప్రణాళికల్లో కీలక మార్పు చేసినట్లు తెలిపారు. రాబోయే పదేళ్లలోపే చంద్రుడిపై స్వయం సమృద్ధితో కూడిన నగరాన్ని నిర్మించడంపై స్పేస్‌ఎక్స్ ఇప్పటికే దృష్టి సారించిందని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. అంగారకుడితో పోలిస్తే చంద్రుడిపై నగరాన్ని నిర్మించడం చాలా వేగంగా సాధ్యమవుతుందని మస్క్ వివరించారు. మానవ నాగరికత భవిష్యత్తును కాపాడటానికి చంద్రుడిపై స్థావరం ఏర్పాటు చేయడమే వేగవంతమైన, సులువైన మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. అంగారకుడికి వెళ్లాలంటే గ్రహాల అనుకూలత కోసం 26 నెలలు ఆగాలని, ప్రయాణానికి ఆరు నెలలు పడుతుందని తెలిపారు. కానీ, చంద్రుడిపైకి మాత్రం ప్రతి 10 రోజులకు ఒకసారి స్పేస్‌క్రాఫ్ట్‌ను పంపవచ్చని, ప్రయాణానికి కేవలం రెండు రోజులే పడుతుందని పేర్కొన్నారు. దీనివల్ల నగర నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయవచ్చని అన్నారు. అయితే, అంగారకుడిపై నగరం నిర్మించే ప్రణాళికను పూర్తిగా విరమించుకోలేదని మస్క్ స్పష్టం చేశారు. "రాబోయే 5 నుంచి 7 ఏళ్లలో మార్స్ నగరంపై కూడా పనులు ప్రారంభిస్తాం. కానీ, ప్రస్తుతానికి మాత్రం నాగరికత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చంద్రుడిపై నగర నిర్మాణానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. స్పేస్‌ఎక్స్ లక్ష్యం ఎప్పటికైనా జీవాన్ని, చైతన్యాన్ని నక్షత్రాలకు విస్తరించడమేనని ఆయన పునరుద్ఘాటించారు.

# తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల సైలెంట్ పిరియడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మైకులు మూగబోయాయి. ర్యాలీలు, సభలు నిలిచిపోయాయి. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచారం జరగకుండా ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అనంతరం 13న ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులకు పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సమాయత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్ల సంఖ్య 52.43 లక్షలు కాగా, అందులో మహిళా ఓటర్లు 26.80 లక్షలు, పురుష ఓటర్లు 25.62 లక్షలు ఉన్నారు. ఈసారి బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఓటింగ్ జరగనుంది. అందుకోసం 16,301 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. పోలింగ్, కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 25,000 మంది పోలీసులను బందోబస్తులో నియమించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 1,900గా గుర్తించగా అత్యంత సమస్యాత్మక కేంద్రాలు 1,400గా గుర్తించారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సీసీటీవీ మానిటరింగ్‌తో పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తయింది. స్ట్రాంగ్ రూమ్‌లలో 24 గంటల భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## 'అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి'

ఖమ్మం: 'అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. (సోమవారం, ఫిబ్రవరి 9వ తేదీ) ఖమ్మం జిల్లా మధిరలో మీడియా సమావేశం నిర్వహించారు భట్టి. 'ప్రతి నెల 1వ తారీఖున ఉద్యోగుల జీతాలు జమ చేస్తున్నాం. ఉద్యోగుల సంక్షేమానికి కోటి రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాం. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఇప్పటికే రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లబ్ధిదారుల తరఫున ప్రభుత్వం చెల్లిస్తుంది. రేషన్ కార్డులతో కుటుంబ సభ్యులకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ. ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు. 2047 విజన్ డాక్యుమెంట్ తో తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యం. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ చేరింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక పట్టణాల్లో శాంతియుత వాతావరణం నెలకొంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ కృషి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ ఐటీఐ కేంద్రాలు ఏర్పాటు. మధిరలో వరద నీరు నివారించేందుకు భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణం. వైరా నదిని టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కేబుల్ విద్యుత్ సరఫరా పనులు.మై మధిర క్లీన్ అండ్ గ్రీన్ ఉండేలా ప్రణాళికలు అమలు' అని భట్టి స్పష్టం చేశారు.

# గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పాలసీలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాలసీలు సమర్థవంతంగా అమలైతేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం 14 శాతం అధిక వడ్డీతో అప్పులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణను గాడిలో పెట్టి, రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పెంచడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రుణాలను రీషెడ్యూల్ చేస్తున్నామని వివరించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి

ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. జూలై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. గర్భిణుల్లో సిజేరియన్లు తగ్గించి, సాధారణ ప్రసవాలు పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. రాష్ట్ర జనాభా నిర్వహణ కోసం మార్చి నాటికి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురానున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యారంగంలో ఒత్తిడి లేని విద్యావిధానం అమలు చేయాలని, పదో తరగతి ఫలితాల్లో మెరుగుదలకు 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరగకూడదని, నూతన ఆవిష్కరణలకు స్వేచ్ఛాయుత వాతావరణం ఉండాలని అభిప్రాయపడ్డారు.

### నీటి సంరక్షణ, అభివృద్ధిపై కీలక సూచనలు

రాష్ట్రంలోని 38 వేలకు పైగా ఉన్న చిన్న నీటిపారుదల చెరువులను పరిరక్షించాలని, భూగర్భ జలాలను 'నీటి బ్యాంకు' తరహాలో వాడాలని సూచించారు. పారిశ్రామిక కాలుష్యంతో జలాలు కలుషితం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు, ఏలూరు సమీపంలో కోకో సిటీ ఏర్పాటు వంటి వినూత్న ప్రాజెక్టులకు అవకాశాలున్నాయని, వీటిని ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు.. మోదీకి ఏం సంబంధం?

మొదటి పేజి తరువాయి

తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు.

### దక్షిణాదికి తీవ్ర అన్యాయం

తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు భాజపా తీవ్ర అన్యాయం చేస్తోంది. బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే.. రూ.6.16 కేంద్రం ఇస్తోంది. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏ రోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదు. మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షాణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు

# స్వయం సహాయక సంఘాల కోసం 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్

మొదటి పేజి తరువాయి

దిశానిర్దేశం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ జోడిస్తేనే మెరుగైన మార్కెట్ సాధ్యమవుతుందని, ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బ్రాండ్ ద్వారా వారి ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుందన్నారు. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల (ఎస్టీపీ) నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రూ.300 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, దీనికి అవసరమైన నిధులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) సమకూరుస్తుందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పేరుకుపోయిన చెత్తను (లెగసీ వేస్ట్) వేగంగా తొలగించాలని స్పష్టం చేశారు.

### 50శాతం పచ్చదనమే లక్ష్యం

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఉగాది నుంచి పాఠశాలల్లో దేశీయ వృక్ష జాతుల పెంపకంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తీరప్రాంత కోత నివారణకు ఉపముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టును అభినందించిన సీఎం, కోతను అరికట్టడంతో పాటు రైతులకు ఆదాయం అందించేలా ఆర్కిడ్స్ సాగును ప్రోత్సహించాలని సూచించారు.

# మోదీ కచ్చితంగా బడాబాయే..

మొదటి పేజి తరువాయి

తాను హిందీలో చెప్పానని అన్నారు. 'మీరు టీ న్యూస్ జర్నలిస్టు అయినంత మాత్రాన మీ ముఖంలో నేను కేసీఆర్‌ను చూడను కదా. జర్నలిస్టుగానే చూస్తాను. అలాగే ప్రధానిని ప్రధానిగానే చూస్తాను.. ఆయన పెద్దన్నే' అని అన్నారు. మీ సారంతా ఇంగ్లీష్ నాకు రాదంటూ టీన్యూస్ జర్నలిస్టును ఉద్దేశించి ముఖ్యమంత్రి సరదాగా అన్నారు.

### ఈగల్ టీమ్‌కు చెప్పాలేమో

పదేళ్లు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ పదేళ్లు నిధులు, అధికారం వారి చేతిలోనే ఉందని, అప్పుడేం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల చేతుల్లోనే కీలక శాఖలు ఉన్నాయని గుర్తు చేశారు. వారు ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే వచ్చేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కేసీఆర్ ఇప్పటి వరకు సభకు రాలేదని, ఇప్పుడు వార్డుల్లో బీఆర్ఎస్ వారిని గెలిపిస్తే వారు అభివద్ధిని అడ్డుకుంటారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల్లో అహంకారం, విషం చిమ్మడం, విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే మాటలు తప్ప ఏమీ లేదని అన్నారు. వారు స్థాయి మరిచి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని, చూస్తుంటే వారి గురించి ఈగల్ టీమ్ గురించి చెప్పాలేమోనని అన్నారు. గంజాయి లేదా కొకైన్ తీసుకుని మాట్లాడుతున్నారా అని అడగాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మానసిక రోగం, ఉన్మాదంతో అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేశారని అన్నారు. విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ 2014 నుంచి 2022 వరకు బీజేపీ తెచ్చిన ప్రతి చట్టానికి మద్దతు పలికిందని ఆరోపించారు. 2014 నుంచి 2021 వరకు రాజ్యసభలో బీజేపీకి మెజారిటీ లేదని, కానీ రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, జీఎస్టీ, నోట్ల రద్దు వంటి చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. నోట్ల రద్దు అద్భుతమని సభలో కేసీఆర్ చెప్పారని, జీఎస్టీని అభినందించారని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంగా మార్చుకున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారని, కానీ చర్యలేమీ తీసుకోలేదని అన్నారు.

### అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం
## కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు

మొదటి పేజి తరువాయి

'లాగులో తొండలు విడిచిపెడుతా', 'గుడ్లు పీకి గోటీలు ఆడుతా', 'పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా' అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్యమంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు ఆయన రద్దు చేయడానికి, జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు" అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంతమంది దేవుళ్లు ఉంటే అంతమంది దేవుళ్లను మొక్కుకున్నా అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టేది లేదని అన్నారు. ఆయన పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదని, లాగుల తొండల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో పాలన పక్కకు పెట్టి కుంభకోణాలకు తెరలేపారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బావమరిది కలిసి దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులు ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే హామీలు అమలవుతాయని ఓటర్లకు సూచించారు.

## పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు

మొదటి పేజి తరువాయి

క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని పవన్ తెలిపారు.

## సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు..
## ప్రభుత్వ ప్రగతి నివేదిక ఇదే: సీఎం చంద్రబాబు

అమరావతి: సంక్షేమ పథకాల అమలు నుంచి భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు తమ ప్రభుత్వ పాలన దార్శనికతను, భవిష్యత్ లక్ష్యాలను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను, అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామని, గత ప్రభుత్వం వీటిని రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టిందని విమర్శించారు. గత పాలనలో జరిగిన భూ అక్రమాలపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. "తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిపాడ్ కోసం ఒక ప్రైవేటు భూమిని అక్రమంగా 22ఏ నిబంధన కింద చేర్చారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈ స్థాయిలో అధికారాన్ని దుర్వినియోగం చేయడం దారుణం. ఇది కేవలం తాడేపల్లికే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటివి జరిగాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగానే భూవివాదాలు లేని పకడ్బందీ సర్వే ప్రక్రియను చేపట్టామని, క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు.

### 2027 నాటికి పోలవరం పూర్తి.. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

రాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరిస్తూ, పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్‌ను గత పాలకులు ధ్వంసం చేయడం వల్ల, ఇప్పుడు దాని పునర్నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్లు ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు శ్మశానం, ఎడారి అని విమర్శించిన అమరావతిని వచ్చే మూడేళ్లలో దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా (మోస్ట్ లివబుల్ సిటీ) తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పన, పారిశ్రామిక ప్రగతిపై మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులతో ఏపీ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. అధికారులంతా టీమ్ స్పిరిట్‌తో పనిచేసి, ప్రభుత్వ పాలన ప్రజలకు వేగంగా అందేలా చూడాలని (స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్) పిలుపునిచ్చారు. రైతుల కోసం మార్కెట్ జోక్యం, ధాన్యం కొనుగోళ్లకు తక్షణ చెల్లింపులు, రోడ్ల నిర్మాణం, ఇంటింటికీ కుళాయి, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. 2026-27 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలని అధికారులను ఆదేశించారు.

## ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలి
## నేతలతో సీఎం రేవంత్

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలు..!

ఢిల్లీ: బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఇటీవల భారీగా పతనం అయిన ఈ రెండు లోహాల ధరలు మళ్లీ పైకెళుతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి దాదాపు 5 శాతం మేర పెరిగింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో (ఎంసీఎక్స్) వెండి కిలో మార్చి నెల కాంట్రాక్ట్ 4.74 శాతం మేర పెరిగి రూ.2,61,745కి చేరింది. అంటే రూ.11 వేలు పెరిగింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఏప్రిల్ కాంట్రాక్ట్ 1.3 శాతం పెరిగి రూ.1,57,540కి చేరింది. అంటే దాదాపు రూ.2 వేలు పెరిగింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ మళ్లీ 5 వేల డాలర్ల మార్కు దాటింది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఔన్సు పసిడి ధర 5004 పలుకుతుండగా.. వెండి ఔన్సు 81 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.1.60 లక్షలు పలుకుతుండగా.. వెండి ధర రూ.2.70 లక్షల పైనే కొనసాగుతోంది. బంగారం, వెండిలో ఇటీవల భారీ కరెక్షన్ కారణంగా ధరలు దిగొచ్చాయి. వెండి ఏకంగా సగం వరకు పతనం అయ్యింది. దీంతో కనిష్ఠాల వద్ద ట్రేడర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని అనలిస్టులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పతనం కావడమూ మరో కారణం. మరోవైపు చైనా సెంట్రల్ బ్యాంక్ వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో పసిడిని కొనుగోలు చేయడంతో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు ఫెడరల్ రిజర్వ్ పరపతి విధాన నిర్ణయాలు.. బంగారం, వెండి ధరలను ప్రభావితం చేయొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండు లోహాల్లో ఇటీవల భారీస్థాయిలో కుదుపు రావడానికి చైనా ట్రేడర్ల స్పెక్యులేటివ్ ట్రేడింగే కారణమని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.

### 37 ఏళ్ల సంప్రదాయాన్ని పక్కన పెట్టిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

ఇరాన్: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ 37 ఏళ్ల సంప్రదాయాన్ని బద్దలు కొట్టారు. 1989 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 8న వైమానికదళ అధికారులతో జరుగుతున్న సమావేశానికి ఈసారి హాజరు కాలేదు. ఇరాన్ ఇంటర్నేషనల్ రిపోర్ట్ ప్రకారం, ఈ సమావేశం 1979 ఫిబ్రవరి 8న వైమానిక దళ అధికారులు రూహుల్లా ఖమేనీకి విధేయత చూపిన రోజును గుర్తుచేస్తుంది. కోవిడ్ సమయంలో కూడా ఖమేనీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసారి ఆర్మ్డ్ ఫోర్సెస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దోల్రహీం మౌసవి వైమానిక దళ అధికారులతో సమావేశమయ్యారు. అమెరికాతో విభేదాలు ముదిరిన నేపథ్యంలో, భద్రతా కారణాల రీత్యా ఈ కార్యక్రమానికి ఖమేనీ దూరంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. యూఎస్ నిమిట్జ్-క్లాస్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ అబ్రహం లింకన్ అరేబియన్ సముద్రంలో ఉంది. జోర్డాన్‌లోని మువఫ్ఫక్ సల్తి ఎయిర్ బేస్‌కు డజన్ల కొద్దీ ఎఫ్-15 ఫైటర్ జెట్లు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్, ఎ-10సి థండర్‌బోల్ట్ ×× గ్రౌండ్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ చేరాయి. రెడ్ సీలో యూఎస్ డిస్ట్రాయర్ యూఎస్ఎస్ డెల్బర్ట్ డి బ్లాక్, గల్ఫ్‌లో ఎంక్యూ-4సి ట్రైటన్ సర్వైలెన్స్ డ్రోన్ కూడా కనిపించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, ట్రంప్ ఇరాన్‌పై దాడి చేసే అవకాశం ఉందని భయాలు వ్యక్తమవుతున్నాయి.

## సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య భారీర్యాలీ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 9 .(లోకల్ గైడ్) స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు ప్రారంభించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పెద్ద గడియారం వరకు సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళలు దారి పొడుగునా ఓటు వేద్దాం – ప్రజాస్వామ్యాన్ని కాపాడుధాం, బుల్లెట్ కన్నా బ్యాలెట్ మిన్న, మై ఓట్ మై ఇండియా తదితర నినాదాలతో మార్మోగించారు. ఈ సందర్భం డా. కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో పురపాలిక పరిధిలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్నారు. నచ్చిన అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఓటును దుర్వినియోగం చేయొద్దని సూచించారు.రోడ్లు, డ్రైనేజ్, మంచి నీరు, పారిశుధ్యం, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో, అభివృద్ధి చేసే వారిని ఎంచుకోవాలని తెలిపారు. ఓటు విలువైనది అని చెబుతూ దానిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యా వంతులు, మహిళలు, యువత, అన్ని వర్గాల ప్రజలు మున్సిపల్



ఎన్నికలలో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ఓటరు గెలుపొందాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సలహాదారుడు కోట్ల రామలింగయ్యా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పుష్పలత, చైతన్య సుధా, ఎన్జీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు నర్సింగ్ కోటయ్యా, అంకూస్, గ్రంథపాలకులు రాజారాం, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల శంకర్ యాదవ్, క్రాంతి, సభ్యులు యాదగిరిగౌడ్, చర్లపల్లి అశోక్, పరమేశ్ కర్ణాకర్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మోడల్స్ సర్టిఫికెట్స్ అందజేత

సిని ప్రముఖ హీరో భానుచందర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్). హైదరాబాద్లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 5వ ఓపెన్ టు ఆల్ స్టైల్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు నల్గొండ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లోని షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియాకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు ప్రముఖ సినీ హీరో భానుచందర్ , నిర్వాహకులు పీవీ శ్రీరాములు చేతుల మీదుగా అంతర్జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించడం వలన మనోధైర్యం కలిగి ఉంటారు కావున ఎంతటి బలవంతులైన మట్టి గరిపించవచ్చు అన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.అంతర్జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థుల పేర్లు : బాలుర డి గ్రూప్ కటాస్ విభాగంలో 1. సిలివేరు యోగేందర్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. బాలుర ఈ గ్రూప్ కటాస్ విభాగంలో2. తలారి చేతన్ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు.బాలికల సి గ్రూప్ కటాస్ విభాగంలో 1. మొండి కత్తి హిమ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు.శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్స్ చిలువేరు యాదయ్య, యాస శ్రీనివాస్ రెడ్డి, గడ్డం త్రిమూర్తి, కుక్క పల్లి నాగేశ్వరరావు అంతర్జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుముందు మరిన్ని విజయాలు సాధిస్తూ కీర్తి ప్రఖ్యతులు పొందేలా ఎదగాలని కోరారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మనోధైర్యం కలిగి ఉండాలి అన్నారు. సిలువేరు నరసింహ, సిలివేరు అనిత, మొండి కత్తి పవన్, మొండి కత్తి వాణిశ్రీ, తలారి వెంకటేశం, తలారి అనిత , శ్రీ చైతన్య స్కూల్ స్టాఫ్ అంతర్జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ & డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7వ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ ఏకాగ్రతతో సాధన చేస్తూ, శక్తి సామర్థ్యాలను మెరుగుపరచుకొని తమని తాము రక్షించుకునేలా తయారవ్వాలని కోరారు. మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు. అంతర్జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.



## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కౌంటింగ్ సూపర్వైజర్లకు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 9 .(లోకల్ గైడ్)2వ సాధారణ ఎన్నికలను సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కౌంటింగ్ సూపర్వైజర్లు , కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా కౌంటింగ్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, మార్గదర్శకాలు , జాగ్రత్తలపై స్పష్టమైన అవగాహన కల్పించమని జిల్లా అదనపు ఎన్నికల అధికారి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి చంద్ర వెల్లడించారు..ఈ శిక్షణను అనుభవజ్ఞులైన మాస్టర్ ట్రైనర్లు అందించగా, రిటర్నింగ్ అధికారులు , సంబంధిత అధికారులు కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలు, మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి లోపాలు లేకుండా, న్యాయసమ్మతంగా , పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు.

## 25వ వార్డు బీజేపీ అభ్యర్థి శంకర్ ను గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన శంకర్ను గెలిపించాలని గద్వాల మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి కోరారు. సోమవారం శంకర్ కు మద్దతుగా భరత సింహారెడ్డి ప్రచారం నిర్వహించారు. రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీకే భరత సింహారెడ్డి మాట్లాడుతూ గద్వాల పట్టణ అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి మా హయాంలోని జరిగిందన్నారు. నెట్టెంపాడు ప్రాజెక్టు లేకుంటే ఈనాడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందే కాదన్నారు. మన హిందుత్వం నిలబలంటే మన శంకర్ కు ఓటు వేయాలన్నారు. పట్టణంలో నాయి బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు ఇచింది డీకే. అరుణ నేను కాదా అని అన్నారు. ప్రస్తుత నాయకులు ఎవరికైనా ఇల్లు ఇచ్చారా ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట 25వ వార్డు బిజెపి అభ్యర్థి శంకర్ పాల్గొన్నారు.

# పెద్ద ఆస్పత్రిలో రోగులపై సిబ్బంది పెత్తనం

- రాత్రి వేళలో నీటి కష్టాలు.
- అర్ధరాత్రి బయట మందులు కొనేదెలా..?
- మారని నర్సుల ప్రవర్తన.
- పట్టించుకోని జిల్లా యంత్రాంగం.




గద్వాల, లోకల్ గైడ్: జిల్లా కేంద్రంలోని పెద్ద ఆసుపత్రిలో రోగులకే పెద్ద రోగం తెచ్చేలా అక్కడ వాతావరణం నెలకొంది. ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ చికిత్సల నిమిత్తం నిరుపేదలు, కర్షకులు, కార్మికులు వస్తుంటారు. ఏదైనా రోగం వస్తే చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన వారితో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ప్రవర్తన తీరు నేటికీ మారకపోవడం జిల్లా యంత్రాంగం అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఆస్పత్రుల్లో వైద్యులు గాని సిబ్బంది గాని ఇచ్చే సలహాలు సూచనలతో సగం రోగం నయమవుతావని పెద్దల నానుడి. ఇక్కడ మాత్రం వారి ప్రవర్తనతో లేని రోగాలు వచ్చేలా ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### మారని స్వీపర్లు దురుసుతనం..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులతోపాటు అక్కడున్న స్వీపర్లు, చివరకు బండలు తుడిచే వ్యక్తులు సైతం ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల, మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తుండడం గమనార్హం. రాత్రి వేళల్లో రోగి వెంట ఉన్న కుటుంబ సభ్యులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రోగికి సెలైన్ బాటిల్ అయిపోవడం, ఏదైనా ఇబ్బందికరంగా ఉందని నర్సులు దగ్గరకు వెళ్తే వారు నిర్లక్ష్యంగా, దురుసుగా ప్రవర్తిస్తుండడం పట్ల పలువురు ఆవేదనకు గురవుతున్నారు. ఎక్కువ మాట్లాడితే పోలీసులను పిలుస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు పలువురు రోగులు ఆరోపించారు.

### దోమల బెడద ఎక్కువే..

ప్రభుత్వ ఆసుపత్రిలోని స్త్రీల వాడు జనరల్ వార్డుల్లో దోమల బెడద ఎక్కువ ఉందని పలువురు రోగులు ఆరోపించారు. కిటికీలకు తలుపులు లేకపోవడంతో బయట నుండి దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా లోనికి వస్తున్నాయని, దీంతో లేని రోగం తెచ్చుకున్నట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు బెడ్ సీట్లను సైతం మార్చే పరిస్థితి లేకపోవడంతో రోగి వెంట ఉన్న కుటుంబ సభ్యులే మార్చుకోవాల్సిన దౌర్భాగ్యస్థితి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొంది.

### అర్థరాత్రి మందులు బయటకొనేదెలా...?

రాత్రి వేళలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఏదైనా అత్యవసరంగా మందులు కావాల్సి వస్తే ఆసుపత్రిలో దొరకని దుస్థితి నెలకొంది. అర్ధరాత్రి 1.30 గంటకు బయట దుకాణాల్లో మందులు తీసుకురావాలని రోగుల కుటుంబ సభ్యులకు చెబుతుండడంతో అంతా ముక్కున వేలేసు కుంటున్నారు. అర్ధరాత్రి ఏ దుకాణాలు తెరిచి ఉంటాయో సిబ్బందికే తెలియాలని పలువురు రోగులు ప్రశ్నిస్తున్నారు.

### తాగే నీటి బాటిల్ తోనే..

ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి ఏడయితే చాలు రోగులకు నీటి కష్టాలు మొదలవుతాయి. బాత్రూంలో నీళ్లు లేక, ఎవరికి చెప్పాలో తెలియక, చెప్పిన ఎలా ప్రవర్తిస్తారో తెలియక వెంట తెచ్చుకున్న తాగునీటి బాటిల్ తోనే వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో అధికారులు పర్యటించకపోవడం వల్లే సిబ్బందిలో మార్పు రావడంలేదని పలువురు పేర్కొన్నారు.

### ఆసుపత్రి బయట నిద్ర..

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కుటుంబ సభ్యులను లోపలికి అనుమతించకపోవడంతో ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. రాత్రి వేళల్లో మహిళలు ఆస్పత్రి కాంపౌండ్ లో ఉన్న చెట్ల కింద, నేలపై నిద్రించాల్సిన దుస్థితి గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొంది. ప్రత్యేకమైన షెడ్డు లేకపోవడంతో మద్యం తాగిన ఆకతాయిల వలన, ఏదైనా విష పాముల వలన జరగరానిది ఏదైనా జరిగితే ఇందుకు బాధ్యులు ఎవరనే ప్రశ్న ప్రశ్నార్థకంగా మారింది. అక్కడున్న సెక్యూరిటీ గార్డ్ మాత్రం ఆస్పత్రి అధికారుల ఆర్డర్ అని తామేమి చేయలేమని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై ఒకసారి పునరాలోచన చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరను ఫోన్ ద్వారా సంప్రదించగా సమస్యను తెలుసుకుని పరిష్కరిస్తానని తెలిపారు.

## అశ్వారావుపేటలో రంగుల రాజకీయం? ఓట్ల కోసం పాకులాట ప్రజలపై నిర్లక్ష్యం!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ఎన్నికలు వస్తేనే నాయకులకు ప్రజలు గుర్తుకొస్తారా? పదవుల కోసం పగటి వేషాలు వేస్తూ జనాలను మభ్యపెట్టడం ఎంతవరకు సమంజసం? ఇప్పుడు అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో సాగుతున్న అభివృద్ధి నాటకాన్ని చూస్తుంటే సామాన్య ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. గత రెండున్నర ఏళ్లుగా అసంపూర్తిగా పడి ఉన్న పనులు, ఎన్నికల నగారా మోగగానే హడావిడిగా రంగులు పూసుకోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. గత రెండున్నర ఏళ్లుగా అశ్వారావుపేట ప్రధాన రహదారులు నరకప్రాయంగా మారాయని, సెంట్రల్ లైటింగ్ పనుల పేరుతో రోడ్లు తవ్వి వదిలేయడంతో వాహనదారులు, పాదచారులు అష్టకష్టాలు పడ్డారని,ఎగిసిపడుతున్న దుమ్ము ధూళి కారణంగా శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నా పాలకులు పట్టించుకోలేదని, రోడ్లు పూర్తి చేయకుండానే, కేవలం ఓట్ల కోసమే అన్నట్లుగా ఇప్పుడు అసంపూర్తి డివైడర్లకు రంగులు వేయడం, హడావిడిగా పోల్స్ నిలబెట్టడం చూస్తుంటే ప్రజలను ఎంత వెర్రివారిగా చూస్తున్నారో అర్థమవుతోందన్నారు.రాష్ట్రస్థాయిలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, వందల కొద్దీ హామీల పరిస్థితి ఏమైందో అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరుగుతున్న తీరే నిదర్శనమని, అధికార పార్టీ నాయకులు కోట్ల రూపాయల అభివృద్ధి అంటూ కొత్త పల్లవి అందుకుంటున్నారని, గత ప్రభుత్వ హయాంలో మొదలైన పనులను కూడా పూర్తి చేయలేని ఈ నాయకులు, ఇప్పుడు మున్సిపల్ పీఠం ఇస్తే అశ్వారావుపేటను ఇంకెన్ని ముక్కలు చేస్తారోనని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి అంటే కేవలం డివైడర్లకు రంగులు వేయడం కాదు. పేదల కడుపు కొట్టిన చరిత్రను ప్రజలు మర్చిపోలేరని, 300 మంది పేదల ఇళ్లను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీస్ పహారాతో దౌర్జన్యంగా నేలమట్టం చేసిన వైనం కళ్ళముందే కదలాడుతుందని, ఇవన్నీ అధికార పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. సామాన్యుడికి ప్రధాన కూడలిలో సెంటు భూమి ఉండకూడదనే కుట్రలు చేస్తున్న వారికి ఇప్పుడు ఓట్లు అడిగే నైతిక హక్కు ఎక్కడుందని విపక్షాలు మరియు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అశ్వారావుపేట ఓటర్లు అమాయకులు కాదు. తమ కష్టాలను పట్టించుకోకుండా, కేవలం ఎన్నికల వేళ రంగుల హంగులతో వంచించాలని చూస్తున్న నాయకులకు బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యామంటున్నారు. “మీ అధికారం, మీ దోపిడీ మాకు తెలుసునని, మీ కల్లబొల్లి మాటలు ఇక సాగవంటూ ప్రజలు అంతర్గతంగా యుద్ధం ప్రకటించినట్టు తెలుస్తుంది. రంగులు వేస్తే ఓట్లు పడతాయనుకోవడం అధికార పార్టీ నాయకుల భ్రమ మాత్రమేనని క్షేత్రస్థాయి పరిస్థితులు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటరు తీర్పు ఎలా ఉండబోతుందో ఎన్నికలయ్యే వరకు వేచి చూడాల్సిందే.

## నల్లగొండ జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ లో కాంగ్రెస్ విజయ కేతనం ఎగరవేస్తుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ఘనవిజయం.

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్) నల్లగొండ జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేస్తుందని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉన్న కైలాస నేత వెల్లడించారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 2 సం;లుగా రోజుకు 18 గంటలు కష్టపడుతూ తెలంగాణ అభివృద్ధి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి తిరుగులేదని ,అభివృద్ధి సంక్షేమం వారి నాయకత్వంలో ముందుకు సాగుతుంది అన్నారు. అప్పులు పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు అన్నారు . ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలో 70% పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు ఉన్నారు . . బిఆర్ఎస్ బిజెపికి ఓటు వేస్తే దండగ సంక్షేమ పథకాలు ఆగిపోతాయి అన్నారు . గత 2 సంవత్సరాలుగా 19 వేల కోట్లు నిధులను పట్టణాలకు ఖర్చు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అన్నారు . సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, కొత్త సిసి రోడ్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 ఉచిత యూనిట్ల కరెంటు, 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు ప్రజాపాలనలో అందిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు. బిఆర్ఎస్ బిజెపి లు అక్రమ సంబంధాలతో గెలవాలని చూస్తున్నారు. దయచేసి వారికి ఓటు వేస్తే మురికి కాల్వలో వేసినట్లే అని అన్నారు.జిల్లాలో బిఆర్ఎస్ బిజెపికి అభ్యర్థులు కరువు అయ్యారుఅని.2029లో తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రానున్నదనీ, ముఖ్యమంత్రిగా రెండవసారి రేవంత్ రెడ్డి అవుతారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జలపెల్లి పరమేష్, ఎండి ముంతాజ్ అలీ, భవ్యతేజ్ రెడ్డి, గౌతమ్, రవీందర్ రెడ్డి, పగిళ్ల రాజు, శరత్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు

## మార్చి 29న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ 70 ఏళ్ల వేడుకలు

పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ .వి. శ్రీనివాస్ రావు....వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 70వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ .వి. శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని 2026 మార్చి 29వ తేదీ (ఆదివారం) న వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈమేరకు కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, 70 ఏళ్ల వేడుకల నిర్వహణ, కార్యక్రమ రూపకల్పన, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం తదితర అంశాలపై సభ్యులందరూ విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఇ .వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్రానికి, దేశానికి అనేక మంది నిపుణులు, ఇంజినీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులను అందించిన గౌరవప్రదమైన విద్యాసంస్థగా గుర్తింపు పొందిందని అన్నారు. 70 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.రాబోయే 70వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించడానికి, అలాగే కళాశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ విరివిగా విరాళాలు అందించి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల సమాచారాన్ని ప్రతి పూర్వ విద్యార్థికి చేరవేసి, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.70 ఏళ్ల వేడుకలు కేవలం ఉత్సవంగా మాత్రమే కాకుండా, పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా నిలవాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం ఇటీవల సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ద్వారా ప్రశంసలు పొందిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ను పూర్వ విద్యార్థుల సంఘం తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రగతికి ప్రిన్సిపాల్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్ తో పాటు పూర్వ విద్యార్థులు ఎల్లయ్య, ఉమేందర్, శ్రీనివాసులు, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, ఎం.మహేందర్, భిక్షపతి, రాజ్ కుమార్, వసంత్ కుమార్, శశి కుమార్, సాయిరాజ్, రవి, వేణు, కుమార్, శ్రీకాంత్, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరం ఉద్యమాలు.

అందరికీ విద్య పేరుతో కొందరికే విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులది..

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి09(లోకల్ గైడ్ న్యూస్):ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి పేదలకు విద్యను దూరం చేసే కుట్ర..యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి..ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ బస్ స్టాండ్ రోడ్డులోని గిర్మాజిపేట గాంధీ భవన్ లో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా 26వ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పార్థసారథి అధ్యక్షత వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యా కార్పొరేటికరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో రేషనలైజేషన్ పేరుతో 3,680 ప్రభుత్వ పాఠశాలల మూసివేయాలని చూస్తున్నారని, విద్యాసంస్థలు ప్రారంభమై ముగింపు దశకు వచ్చిన విద్యార్థులకు న్యాయమైన వసతులు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాసర విద్యార్థుల బాధలు తీర్చలేని స్థితిలో పాలకులు ఉన్నారని, ఆశ్రమ విద్యాసంస్థల్లో కలుషిత ఆహారంతో విద్యార్థులు అల్లాడుతున్నారని దీనికి కారణాలేమిటో ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేస్తాలేదని ఆరోపిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులను ఉద్యోగం నుండి తొలగించాలని అన్నారు. జూనియర్ కళాశాల్లో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ , సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ యూనివర్సిటీలు ఉన్నాయని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, 22 జిల్లాల్లో సైతం విద్యాధికారులు లేరని, కళాశాల విద్యాలో 7550 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీలల్లో 2560 టీచింగ్, 3,000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యాశాఖ చోద్యం చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదాళ్ళ శరత్, జిల్లా కమిటీ సభ్యులు శివ కుమార్, పవన్, అభిరామ్, శ్రేయాస్, ప్రభాస్, రాజు, సంతోష్, రాకేష్, నిఖిల్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ను సోమవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. పరకాల పురపాలక సంఘంలో 22వార్డులకు ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల విధులను నిర్వర్తించే పోలింగ్, అదనపు పోలింగ్ అధికారులు, ఓపీవోల ఆయా వార్డులకు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. 22 వార్డులకు 44 పోలింగ్ కేంద్రాలు ఉండగా 44మంది పోలింగ్ అధికారులు, అదనంగా తొమ్మిది మంది (ఇరవై శాతం )మొత్తంగా 53మంది, అదనపు పోలింగ్ అధికారులు 44 మంది (ఇరవై శాతం) అదనంగా కలిపి 53మంది, ఓపీవోలు 132 మంది, అదనంగా ఇరవై శాతం కలిపి 158మంది, అదేవిధంగా రిజర్వు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు చేశారు.ఈ సందర్భంగా పరకాల పురపాలక కమిషనర్ అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కార్మికోద్యమానికి ముక్కుతాడు వేసేందుకే మోడీ సర్కార్ కుట్ర.

ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి. ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 9, ( లోకల్ గైడ్ ): కార్మిక ఉద్యమానికి మొకుతాడు వేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నరసింహారెడ్డి విమర్శించారు. సోమవారం హైదర్ గూడ, ఎర్రబోడ లేబర్ అడ్డా తదితర ప్రాంతాల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.లేబర్ కోడ్స్ అనేవి కార్మికుల మెడకు ఉరితాళ్లని, కార్మికోద్యమాన్ని అణిచివేయడానికి మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన అస్త్రాలని మండిపడ్డారు.దేశంలో పెట్టుబడిదారుల లాభాలు కాపాడేందుకు కార్మికులపై దాడి చేయడమే మోడీ ప్రభుత్వ విధానమని విమర్శించారు.2022 డిసెంబర్ నాటితో పోలిస్తే 2024 నాటికి సేవారంగం ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయని, దాని ప్రభావమే ఐటీ రంగంలో రిట్రెంచ్‌మెంట్లు అని తెలిపారు. ఈ సంక్షోభ దశలో లాభాలు తగ్గకూడదంటే కార్మికుల హక్కులను తొక్కేయడమే పెట్టుబడిదారుల ఏకైక మార్గమైందని అన్నారు. అందుకే లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని స్పష్టం చేశారు.మోడీ సర్కార్ చేపట్టిన వర్గదాడిలో లేబర్ కోడ్స్ కీలకమైనవని, ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేశారని, మూడు రైతు నల్ల చట్టాలను దొడ్డిదారిన మళ్లీ తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తన చట్టం కూడా అందులో భాగమేనని పేర్కొన్నారు. ఇది కష్టజీవులపై సాగుతున్న కసిగా దాడి అని అన్నారు.దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 సంవత్సరాల చరిత్ర ఉందని, ఏ చట్టాలు లేకముందే కార్మికులు పోరాడి హక్కులు సాధించుకున్నారని గుర్తు చేశారు.1948 ఫ్యాక్టరీ చట్టం ద్వారాయ ఎనిమిది గంటల పని దినం అమలులోకి వచ్చిందని, స్వతంత్ర భారతంలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ కార్మికుల నిరంతర పోరాటాల ఫలితమే తప్ప ప్రభుత్వాల బిక్ష కాదని స్పష్టం చేశారు.గుజరాత్ నుంచి ఢిల్లీకి దిగుమతి అయిన మోడీ, కొద్దిమందికి అమృతభాండం చిలికిస్తూ, కోట్లాది కష్టజీవులకు డ్రీప్ ఇరిగేషన్ విధానంలో విషాన్ని ఎక్కిస్తున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ విషాన్ని మింగి చావడం కన్నా తిరగబడడమే మన ముందున్న కర్తవ్యం అని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఏఐటియుసి మరియు కార్మిక సంఘం నాయకులు కే వాణి జి సత్యం నాగార్జున చారి, కుమార్, రామచందర్, కళ్యాణి, లక్ష్మి, జైహింద్ చారి, సలీం, సాబీర్ తదితరులు పాల్గొన్నారు

## 6 వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించిన. నేనావత్ జమున భాయ్ కిషన్ నాయక్

- ఎన్నేపల్లిలో దర్గాను సందర్శించి జమున భాయ్ గెలవాలని ప్రార్థించారు
- ఈనెల 11న హస్తము గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండి

వార్డులో సిసి రోడ్లు వీధి దీపాలు అండర్ డ్రైనేజ్ అభివృద్ధికి కృషి

డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్



వికారాబాద్, (లోకల్ గైడ్, తెలంగాణ )వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని 6వ వార్డ్ వెంకటాపూర్ తాండ ఎన్నెపల్లి పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలసి వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా



రెండున్నర సంవత్సరాలలో పేదలకు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రైతు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వాంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లును ఇచ్చి అండగా నిలబడుతుంది అని అన్నారు.రానున్న మూడు సంవత్సరాలలో ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది అని అన్నారు..అభివృద్ధికి ఓటు వేయండి. అభ్యర్థి నినావత్ జమున భాయ్ కి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు తాండవాసులు ఎన్నపల్లి కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం లో 118 అర్జీలు,హనుమకొండ జిల్లా ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి 118 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

# ముగింపు దశకు చేరుకున్న ఎన్నికల ప్రచారహోరు

అధికార కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత?

వాగ్దానాలు తప్ప అమలు ఏదంటూ ప్రశ్నిస్తున్న ప్రజలు

అశ్వారావుపేట లోకల్ గైడ్ : గత 30 సంవత్సరాల నుండి తెరచాటు నుండి మనల్ని పరిపాలించిన ఒకే ఒక వ్యక్తి ఇప్పుడు మున్సిపల్ పీఠంపై కన్నేశారని, ఇప్పటికే అశ్వారావుపేటలో వారు ఏం చేస్తున్నారో అందరికీ తెలుసునని సామాన్య ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రెండు సంవత్సరాల నుండి మమ్మల్ని దుబ్బా ధూళి మింగిస్తున్న వారు పోలీస్ స్టేషన్లను, రెవిన్యూ ఆఫీసులను తన గుప్పెట్లో పెట్టుకొని సామాన్యుల హక్కులను హరించడమే కాకుండా ఇబ్బందులకు గురి చేశారని ప్రజలు వాపోతున్నారు. వంద ఓట్లు కూడా లేని వారిని తమ స్వప్రయోజనాల కోసం మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచులుగా చేసి తమ పబ్బం గడుపుకున్నారని, ఇప్పుడు మున్సిపల్ పీఠంపై కన్నేసారని, అశ్వారావుపేట రింగ్ రోడ్ లో ముస్లింలను చిన్నచిన్న కార్మికులను ఒక దళితులకు చెందిన భూమిపై ఇబ్బందులు సృష్టించి, రింగ్ రోడ్డు రాజకీయం ఎలా జరిగిందో తెలుసునని, అశ్వారావుపేట ప్రజల 25 ఏళ్ల కళ నెరవేరుస్తానంటూ నారాయణరావు ఎస్టేట్ అంటూ ప్రగల్భాలు పలికిన వీరు 300 మంది పేదలు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని ఇల్లు కట్టుకుంటే రెండు సంవత్సరాల తర్వాత కనీసం నోటీసు కూడా లేకుండా జెసిబి లతో పోలీస్ పహారాల్లో నేలమట్టం చేసిన చరిత్ర మరువరానిదని, మరలా ఇప్పుడు ఎన్నికల్లో ఓట్ల కోసం నాలుగు వేల మందికి శాశ్వత భవనాలు నిర్మిస్తామంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు.గతంలో వీరి హయాంలోనే దొంతుకుంట చెరువు మినీ ట్యాంక్ బండ్ అంటూ రెండు కోట్లు కాజేసిన సంగతి గుర్తు చేసుకోవాలని, మరలా ఇప్పుడు అదే రింగుబద్దకు మరో ఐదు కోట్లు అంటూ ఇంకా అనేక హామీలతో ముందుకు వస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. సేవ్ అశ్వారావుపేట అని ఉద్యమాలు చేసిన దుస్థితి అశ్వారావుపేట ప్రజలకు వచ్చిందని, అవేమీ పట్టించుకోని నేతలు కొందరు అధికారం కోసం మున్సిపాలిటీ అభివృద్ధికి 45 కోట్లు ఖర్చు పెడతామంటూ మోసపూరిత వాగ్దానాలు




చేస్తున్నారని, అనేక వాగ్దానాలు చేస్తూనే పైన అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి ఇక్కడ కూడా గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, అటువంటప్పుడు మోసపూరిత వాగ్దానాలు చేయాల్సిన అవసరం ఏముందని, గెలిచినా ఓడినా అశ్వారావుపేట అభివృద్ధి చేయొచ్చు కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గెలుపు కోసం బెదిరింపులు అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో వచ్చిన కోట్లాది రూపాయల సిసి రోడ్ల నిధులను ఖర్చుపెట్టి మేమే తీసుకొచ్చామని చెప్పుకోవడం మరీ విడ్డూరంగా ఉందని, అశ్వారావుపేటలో ఇప్పుడు నడుస్తున్న సెంట్రల్ లైటింగ్, వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, ఆర్టీవో ఆఫీస్, ఇంకా అనేక రకాల సదుపాయాలను బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే అశ్వారావుపేటకు వచ్చాయని,బిఆర్ఎస్ పునాదుల మీద రిబ్బన్ కటింగ్ చేస్తూ మేమే చేశామని ప్రగల్బాలు పలకటం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ అని చెప్పుకుంటున్న నేతలు మునిసిపల్ నోటిఫికేషన్ వచ్చిన దగ్గర నుండి కనీసం ఎన్నికలు జరుగుతున్నాయి కదా అశ్వారావుపేట ప్రజలకు దుమ్ము ధూళిని దూరం చేద్దామనే ధ్యాస కూడా లేదని, రింగ్ రోడ్ లో ఆ దుబ్బ లోనే ప్రజలు మునిగి తేలుతున్నారని ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీని ఉద్ధరించడానికి ప్రత్యక్ష రాజకీయాల్లో పదవుల కోసం ముందుకు వచ్చామని చెప్పుకుంటున్న వీరు ఇప్పటివరకు అశ్వారావుపేట అభివృద్ధి గుర్తుకు రాలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు అనగానే అశ్వారావుపేట అభివృద్ధి గుర్తొచ్చిందా అని ప్రజలు నిలదీస్తున్నారు. ఇటువంటి దోపిడీ శక్తులను దళారి శక్తులను ఓడించే సమయం అవకాశం అశ్వారావుపేట మున్సిపాలిటీ ప్రజలకు వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనే ఇటువంటి శక్తులు అధికార పీఠం మీద కూర్చోకుండా వ్యతిరేక ఓటు వేసే అవకాశం కోసం అశ్వారావుపేట ప్రజలు ఎదురుచూస్తున్నట్టు తెలుస్తుంది. ఓటును సద్వినియోగం చేసి అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో నడిపే విధంగా ఓటును సద్వినియోగం చేసి దుష్టశక్తులకు ప్రజా వ్యతిరేకులకు అవకాశం లేకుండా అభివృద్ధిని కాంక్షిస్తున్న వారికే ఓటు వేసి మున్సిపల్ ఎన్నికలలో విజయాన్ని అందించాలని ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు.

## సూర్యాపేట పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

బిమున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

బియూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి పిలుపు

బిమున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ అభ్యర్థి నివేదిత తో కలిసి ప్రచారంలో పాల్గొన్న శ్రావ్య సుధీర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)సూర్యాపేట పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి అన్నారు. ఈ నెల 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సూర్యాపేట పట్టణంలోని పలు వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, పట్టణాల అభివృద్ధి కై కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, ప్రభుత్వ క్రీడా పాఠశాల, ప్రభుత్వ ఇంజనీరింగ్, డిగ్రీ, మహిళా జూనియర్ కళాశాలల ఏర్పాటు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వం సూర్యాపేట పట్టణంలో డ్రైనేజ్ పైప్ లైన్ల పునర్నిర్మాణాన్ని విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దాని పునర్నిర్మాణానికి పనులను ప్రారంభించిందని గుర్తు చేశారు. అనంతరం 11, 12, 40, 46, 47 వార్డులలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి సూపర్ షి స్టేట్ కోఆర్డినేటర్ విద్యారెడ్డి, యూత్ కాంగ్రెస్ పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు భూక్య శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలి

సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 9, (లోకల్ గైడ్ ): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సోమవారం చింతల్ మెట్ అడ్డ దగ్గర కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు కార్మికులకు శాపంగా మారాయన్నారు. మోడీ సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2025 విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాడంతో పాటు విబి రాంజీ చట్టాన్ని కూడా రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయరాదన్నారు. ఈ కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే అన్ని కార్మిక సంఘాలు కలిసి ఐక్య పోరాటాలు చేయాలన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకువచ్చిన ఈ నాలుగు లేబర్ కోడలను నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేనిచో ఈ చట్టాలను రద్దు చేసే వరకు కార్మిక పోరాటాలు చేస్తూ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యూ నాయకులు చెన్నయ్య, ఆదిరాల రవి, దాసరి ఈశ్వర్, నాగేష్,అశోక్‌లి మొదలవు కార్మికులు పాల్గొన్నారు

## మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మక్తల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి ఉమేర్ జాబివుల్లా కొత్వాల్ కి ఓటు వేసి గెలిపించాలని సయ్యద్ ఫసి హుస్సేన్ 60వ డివిజన్ లో పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మక్తల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలిమహబూబ్ నగర్ జిల్లా కేంద్రం 60వ డివిజన్ న్యూటన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి ఉమేర్ జాబివుల్లా కొత్వాల్ కి ఓటు వేసి గెలిపించాలని సయ్యద్ ఫసి హుస్సేన్ 60వ డివిజన్ లో పాదయాత్ర చేస్తూ ప్రజలతో కలిసి సమస్యలు అడిగితెలుసుకున్నారు సంక్షేమ పథకాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలు సంక్షేమ పథకాలు మరి తెల్ల రేషన్ కార్డులు మరి సన్నబియ్యం ఇస్తున్నాం అన్ని విధాలుగా అమలయ్యే ప్రయత్నం చేస్తున్నాం మరి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి చెందాలంటే వార్డుల వారీగా అభివృద్ధి చేసి మహబూబ్ నగర్ పట్టణంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉమేర్ జాబివుల్లా కొత్వాల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని సయ్యద్ ఫసి హుసేన్ కోరారు స్థానిక నాయకులతో కలిసి డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు మరి ఉమెర్ జాబి ఉల్లా కోత్వాల్ యొక్క తండ్రి ఉబేదుల్లా కోత్వాల్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాలుగు దశబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ప్రజలతో కలిసి మెలిసి ఉండే నాయకుడు ఉబేదుల్లా కోత్వల్ తనయుడు యువ నాయకుడు ఉమేర్ జబీబుల్లా కోత్వాల్ అభ్యర్థి ని భారీ మెజార్టీతో గెలిపించాలని సయ్యద్ ఫసి హుసేన్ కోరారు మరియు దాసరి ప్రసాద్ నరేష్ ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సలాం పాల్గొన్నారు

## జాతీయ సార్వత్ర-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)మేడ్చల్ ఫిబ్రవరి 12 నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని బి ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో ఆదివారం ఆయన కార్యాలయంలో సిపిఐ నాయకులు, కార్మికులు, గోడపత్రికను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.. ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు జరుగుతున్న జాతీయ సమ్మెలో ప్రతీ కార్మికుడు బాధ్యతగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె కీలకమని తెలిపారు.. కార్మికవర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు..

## పత్తి కొనుగోలుకు చివరి తేది ఫిబ్రవరి 20 ... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

గడువులోగా సీసీఐకి పత్తి తీసుకొని రావాలి



ఖమ్మం లోకల్ గైడ్:ప్రస్తుత పంట సంవత్సరం 2025-26 లో కనీస మద్దతు ధర క్రింద పత్తి కొనుగోలుకు ఫిబ్రవరి 20 చివరి తేదీగా సిసిఐచే నిర్ణయించినట్లు, పత్తి రైతులలో ఇంకా ఎవరైనా సిసిఐకి మద్దతు ధరపై పత్తి అమ్ముకొనుటకు ఉంచినట్లయితే ఫిబ్రవరి 20లోగా తీసుకొని



రావాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పత్తిని విక్రయించడానికి కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ ను బుక్ చేసుకోవాలని, ఫిబ్రవరి 21 నుండి సిసిఐ వారు కొనుగోళ్ళు నిలిపి వేయనున్నందున, రైతులు తమ పత్తిని ఫిబ్రవరి 20 లోగా విక్రయించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





ఖమ్మం :లోకల్ గైడ్:ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపి వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో విద్యుత్ సేవలకు డిజిటల్ బలం

గూగుల్ మ్యాప్‌తో అనుసంధానమైన గ్రిడ్ నెట్‌వర్క్ ప్రారంభం




ఖమ్మం:లోకల్ గైడ్:విద్యుత్ సేవలను మరింత వేగవంతం చేయడంతో పాటు ఫీల్డ్ సిబ్బంది పనిని సులభతరం చేయాలనే లక్ష్యంతో ఖమ్మం జిల్లాలో విద్యుత్ శాఖ ఒక వినూత్నమైన డిజిటల్ గ్రిడ్ మ్యాప్‌ను ప్రారంభించింది. జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ ఆధునిక గ్రిడ్ మ్యాప్, గూగుల్ మ్యాప్‌తో అనుసంధానమై ఉండడం విశేషం. ఈ డిజిటల్ మ్యాప్‌లో జిల్లా వ్యాప్తంగా ఉన్న 33 కేవీ సబ్ స్టేషన్లు, వాటికి అనుసంధానమైన 11 కేవీ, 33 కేవీ లైన్లతో పాటు ట్రాన్స్‌కో పరిధిలోని 132, 220 మరియు 400 కేవీ విద్యుత్ లైన్ల పూర్తి వివరాలు స్పష్టంగా పొందుపరచబడ్డాయి. దీంతో విద్యుత్ నెట్‌వర్క్ మొత్తం ఒకే ప్లాట్‌ఫారమ్‌లో సిబ్బందికి అందుబాటులోకి వచ్చింది. ప్రత్యేకంగా రూపొందించిన ~= కోడ్‌ను మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేయడం ద్వారా, ఫీల్డ్ సిబ్బంది నేరుగా అవసరమైన సబ్ స్టేషన్ లేదా లైన్ ప్రాంతానికి గూగుల్ మ్యాప్ నావిగేషన్ సహాయంతో చేరుకునే అవకాశం కల్పించబడింది. దీంతో లొకేషన్ గుర్తించడంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోయి, మరమ్మత్తులు, ఫాల్ట్ రెక్టిఫికేషన్, లైన్ ఇన్‌స్పెక్షన్ వంటి పనులు మరింత సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నారు. ఈ డిజిటల్ గ్రిడ్ మ్యాప్ అమలుతో ఫీల్డ్ కార్యకలాపాల్లో సుమారు 70 శాతం వరకు సమయం ఆదా అవుతుందని అధికారులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడానికి, వినియోగదారులకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి ఈ సాంకేతిక వ్యవస్థ ఎంతో దోహదపడనుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విద్యుత్ సేవలను ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ డిజిటల్ గ్రిడ్ మ్యాప్‌ను అభివృద్ధి చేసినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ పరిష్కారాలను అమలు చేసి ఖమ్మం జిల్లాను విద్యుత్ రంగంలో స్మార్ట్ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా ఈ చర్య ఒక కీలక అడుగుగా నిలవనుంది.

**హెడ్‌లైన్ సూచనలు:**

1. ఖమ్మం విద్యుత్ సేవల్లో డిజిటల్ విప్లవం2. గూగుల్ మ్యాప్‌లో ఖమ్మం జిల్లా విద్యుత్ గ్రిడ్ సమాచారం3. క్యూఆర్ కోడ్‌తో విద్యుత్ నెట్‌వర్క్ సులభంగా అందుబాటులోకి4. ఫీల్డ్ సిబ్బందికి సమయ ఆదా చేసే డిజిటల్ గ్రిడ్ మ్యాప్5. ఖమ్మం జిల్లా విద్యుత్ సేవల్లో స్మార్ట్ టెక్నాలజీకి శ్రీకారం

# ఫిబ్రవరి 11న మాజీసైనికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం

-శ్రీనేష్ కుమార్ నోరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాజీసైనికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారానికి ఆర్మీకి చెందిన కొందరు అధికారులు ఫిబ్రవరి 11వ తారీకున (మంగళవారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్ సోమాజీగూడాలో ఉన్న ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయానికి విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా మాజీసైనికులు ఎదుర్కొంటున్న పెన్షన్‌కు సంబంధించిన సమస్యలు, సేవా అంశాలు లేదా ఇతర వ్యక్తిగత సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లే అవకాశం కల్పించబడిందని తెలిపారు. కావున పెన్షన్ సమస్యలు లేదా ఇతర ఏవైనా సమస్యలు ఉన్న మాజీసైనికులు తప్పక సోమాజీగూడాలోని ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏదులాపురంలో పీఎస్ఆర్ యూత్ 'బైక్ ర్యాలీ' సక్సెస్



ఈదులాపురం:లోకల్ గైడ్:ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీఎస్ఆర్ యూత్ ఖమ్మం నగర అధ్యక్షుడు దుంపల రవి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ విజయవంతమైంది. మారెమ్మ గుడి నుంచి వెంకటగిరి క్రాస్ రోడ్డు వరకు వందలాది బైక్‌లతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళ్లెం వెంకట్ రెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, ఇమామ్, మజీద్, ఏనుగు మహేష్ పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. పీఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీతో ఏదులాపురం పురవీధులన్నీ 'జై కాంగ్రెస్' నినాదాలతో హోరెత్తాయి. యువత పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ర్యాలీ ఆద్యంతం జోష్‌గా సాగింది.

# శంకర్‌పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వార్డుల వారీగా పార్టీ అభ్యర్థులకు మద్దతుగా

-ప్రచారం నిర్వహిస్తున్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గుమ్మడిశెట్టి సాయిబాబా



శంకర్‌పల్లి,(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శంకర్‌పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించింది. మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి సూచనల మేరకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ని 2వ, 3వ వార్డులకు ఇంచార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా 2వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీసోళ్ల సంధ్యా రాణి శ్రీధర్ కు మద్దతుగా, అలాగే 6వ వార్డు చిన్న శంకర్‌పల్లిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా సీనియర్ నాయకులు కార్తీక్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కొమిరిశెట్టి సాయిబాబా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, దారుగుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్, దారుగుపల్లి పరమేష్‌తో పాటు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మెగా స్నాతకోత్సవం

అంతర్జాతీయ వ్యవసాయ నిపుణులు ప్రభు పింగళి కి గౌరవ డాక్టరేట్.




రాజేంద్రనగర్ ఫిబ్రవరి 9, (లోకల్ గైడ్ ): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పెండింగ్ లో ఉన్న 56,57,58 సంయుక్త స్నాతకోత్సవం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ మెగా స్నాతకోత్సవం లో 2135 మంది అండర్ గ్రాడ్యుయేట్స్, 480 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్, 129 మందికి పీ హెచ్ డీ అభ్యర్థులకు పట్టాలు అందచేశారు. అదే విధంగా ఆరుగురు పీ హెచ్ డీ అభ్యర్థులకి, 26 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్, 64 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి బంగారు పతకాలు అందచేశారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన అంతర్జాతీయ వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ ప్రభు పింగళి కి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ముందుగా ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తన స్నాతకోత్సవ నివేదికని సమర్పించారు. బోధన, పరిశోధన, విస్తరణ అంశాలలో విశ్వవిద్యాలయం అనేక చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తుందని తెలిపారు. తొలిసారిగా వ్యవసాయ కూలీల పిల్లలకి యూ జీ కోర్సుల్లో 15 శాతం సీట్లు ప్రత్యేకంగా కేటాయించామన్నారు. అలాగే ప్రత్యేక కోటా సీట్ల ఫీజు ని 10 లక్షల రూపాయల నుంచి 5 లక్షలకి తగ్గించినట్లు తెలిపారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా 1200 గ్రామాల్లోకి వెళ్లి లక్షా 20 వేలమంది రైతులని నేరుగా కలిసామని జానయ్య వివరించారు. నూతనంగా కొడంగల్, నిజామాబాద్, హుజూర్ నగర్ లలో వ్యవసాయ కళాశాలలను ప్రారంభించామన్నారు. వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ సహా అనేక అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేస్తున్నామన్నారు. ఈ అన్ని చర్యల వల్ల విశ్వవిద్యాలయం ర్యాంక్ 37 నుంచి 24 కు పెరిగిందని జానయ్య ప్రకటించారు. ఐకార్, రాష్ట్ర ప్రభుత్వాల నిరంతర సహకారం తో విశ్వవిద్యాలయాన్ని అత్యున్నత స్థానానికి తీసుకుని వెళ్ళడానికి కృషి చేస్తామని అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. తన చిరకాల మిత్రుడు, అత్యంత ప్రతిభాశాలి జానయ్య నేతృత్వం లో విశ్వవిద్యాలయం మంచి ప్రగతి సాధిస్తోందని ముఖ్య అతిధి, టాటా - కార్నెల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రిషన్ డైరెక్టర్ ప్రభు ఎల్ పింగళి అభినందించారు. 1960 లలో ఆహార కొరత ఎదుర్కొన్న భారత దేశం హరిత విప్లవం వల్ల నేడు ఆహార ఉత్పత్తులని ఎగుమతి చేసే స్థాయి కి ఎదిగిందని ఆయన వివరించారు. అధిక సంఖ్యాక ప్రజలలో పోష్టికాహార లోపం ఉందన్నారు. అదే విధంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజల ఆహార అలవాట్లలో అనేక మార్పులు వచ్చాయని, పాశ్చాత్యుల ఆహారపు అలవాట్లు మన వారికీ అలవడుతున్నాయని ప్రభు పింగళి వివరించారు. కోవిడ్ తర్వాత డిజిటలీకరణ కారణంగా వివిధ యాప్ ల ద్వారా ఇంటి వద్దకే ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సాగు పద్ధతులు, పంటల సరళి, విధానాలు మార్చాల్సిన అవసరం ఉందని ప్రభు పింగళి పేర్కొన్నారు. అదునాతన టెక్నాలజీలు, డిజిటల్ విధానాలని, విస్తరణ సేవలని సన్న, చిన్నకారు రైతాంగానికి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పంటల వైవిధ్యకీరణ కి తోడ్పడే విధంగా వ్యవసాయ విధానాలు రూపొందించాలని ప్రభు పింగళి సూచించారు. రవాణా, మార్కెటింగ్ వ్యవస్థ, నిల్వ సదుపాయాలలో ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడులు అధికం కావాలన్నారు. వినియోగదారుల ఆహారపు అలవాట్లకి అనుగుణంగానూ, ప్రజలకి పౌష్టికాహార భద్రత అందించే విధం గానూ ప్రణాళిక లు ఉండాలని ప్రభు పింగళి అభిప్రాయ పడ్డారు. బంగారు పతకాలు ప్రధానం వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 56,57,58 సంయుక్త స్నాతకోత్సవం లో 64 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి, 26 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి, ఆరుగురు పీ హెచ్ డీ లకు బంగారు పతకాలు అందచేశారు. 56 వ స్నాతకోత్సవానికి సంబంధించి బీ టెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) విద్యార్థిని గన్నేరపు నవ్య ఆరు బంగారు పతకాలు సాధించింది. అలాగే 58 వ స్నాతకోత్సవానికి సంబంధించి బీ టెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) విద్యార్థిని స్నేహలత ఏడు బంగారు పతకాలని సాధించింది. బీ ఎస్సీ(అగ్రికల్చర్ ) విద్యార్థిని మారం సంజన 5 బంగారు పతకాలు సాధించింది.




# సంక్షేమం వైపా ? సంక్షోభం వైపా ?

రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ లో జరిగిన అభివృద్ధి శూన్యం..

రేవంత్ ను నమ్మి ఓటేసిన ప్రజలు కన్నీరుపెడుతున్నారు

సంక్షేమ పథకాలు బంద్...అభివృద్ధి నిల్

మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

బీఆర్ఎస్, మిత్రపక్షం బలపరిచిన అభ్యర్థులను

బంపర్ మెజారిటీతో గెలిపించుకుందాం

పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలి

అభివృద్ధికి బాటలు వేసుకోవాలి

కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు విని మరోసారి

మోసపోవద్దు...మోసపోతే గోసపడతారు

రాజ్యసభ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,

తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి,

మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్,తెలంగాణ )" మిర్యాలగూడ పట్టణ ప్రజలు సంక్షేమం వైపా ? సంక్షోభం వైపా ? అనేది ఆలోచించుకోవాలి. మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి, రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఏమైనా అభివృద్ధి జరిగిందా అనే అంశంపై ఒక్కసారిబేరీజు వేసుకోవాలి. రెండేండ్ల లో కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ అభివృద్ధి తిరోగమనంలో 20 ఏండ్లు వెనక్కి వెళ్ళింది. ఇకపై కూడా అభివృద్ధి చేయాలనే ఆలోచన కాంగ్రెస్ కు లేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ లో జరిగిన అభివృద్ధి శూన్యం...రేవంత్ ను నమ్మి ఓటేసిన ప్రజలు కన్నీరుపెడుతున్నారు. ప్రజా సంక్షేమ పథకాలు బంద్ అయ్యాయి. అభివృద్ధి ఆగిపోయింది. అధికారంలో ఉన్నామని విర్రవీగుతూ ప్రతీ వేదికపై బీఆర్ఎస్ చీఫ్, తెలంగాణ జాతిపిత కేసీఆర్ ను ఉద్దేశించి పరుషపదజాలంతో తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ సర్కార్ కు మున్సిపల్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలి. గుణపాఠం నేర్పాలి. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి. బీఆర్ఎస్, మిత్రపక్షం బలపరిచిన అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించుకోవాలి. పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలి....అభివృద్ధికి బాటలు వేసుకోవాలి. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు విని మరోసారి మోసపోవద్దు...మోసపోతే గోసపడతారు. ఇచ్చిన హామీలనే నేటికీ అమలుచేయలేకపోయిన దద్దమ్మ సర్కార్ రేవంత్ ది. ఎన్నికల ప్రచారంలోనూ ఆపార్టీ నేతలు నోటికొచ్చిన హామీలను ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారు. హామీల గురించి ఒక్కో నేతది ఒక్కో దారి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం. రుణమాఫీలు చేస్తాం. .రుణాలు ఇప్పిస్తామంటూ వార్డుల్లో తిరుగుతున్న కాంగ్రెస్ నేతలు ప్రజలకు చెబుతూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధయ్యారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మకండి. అధికారంలో మేమే ఉన్నాం..కాంగ్రెస్ ను గెలిపించకపోతే నిధులు ఆగిపోతాయి వంటి బూటకపు మాటలు నమ్మొద్దు. పట్టణ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయించే బాధ్యత నాది. బీఆర్ఎస్, మిత్రపక్షం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి. ఓటేసే ముందు విజ్ఞతతో ఆలోచించండి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఇంటి పార్టీ బీఆర్ఎస్ కు బాసటగా నిలవండి. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి బంపర్ మెజారిటీతో గెలిపించుకుందాం...." అని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 12, 13, 32 వార్డుల్లో రాజ్యసభ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి నల్లమోతు భాస్కర్ రావు పర్యటించారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను, మిత్రపక్షం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని వార్డు ప్రజలను కోరారు. పట్టణంలోని 48 వార్డుల్లో మెజారిటీ స్థానాలను గెలుపొంది పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేద్దామని అన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో నయా పైసా అభివృద్ధి జరగలేదన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. బీఆర్ఎస్ పార్టీని పటిష్టం చేసేందుకు కష్టపడుతున్న కార్యకర్తలను, యువజన నాయకులను, సోషల్ మీడియా టీమ్ ను భాస్కర్ రావు అభినందించారు.

**కామెంట్స్....**

మున్సిపల్ ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలి. కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను చైతన్య పరచాలి. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించాలి. కేసీఆర్ గారు రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 కు పెంచుతామని ఎన్నికల ముందు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే చేసి చూపించారు. రేవంత్ రెడ్డి రూ. 4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదు. పక్కనే ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 బాకీ పడింది. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేది. రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. ఫ్రీ బస్సు అని చెప్పి మగోళ్లకు డబల్ టికెట్ కొట్టారు, ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారు. ఒవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్ లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యి అనాలి. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారు.. అవి తీసుకొని మోసపోవద్దు. మహిళలకు రావాల్సిన రూ. 60,000 అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలి. మైనార్టీలకు అండగా నిలిచింది, షాదీ ముబారక్ ఇచ్చింది బీఆర్ఎస్ మాత్రమే. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని చేయలేదు. కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించండి.

## వృత్తి నిబద్ధత చాటుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు

-కోల్పోయిన బంగారు బ్రేస్‌లెట్‌ను గుర్తించి బాధితురాలికి అప్పగింత

-పోలీసులకు ధన్యవాదాలు తెలిపిన ఫిర్యాదురాలు




కూకట్ పల్లి, ,(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కోల్పోయిన బంగారు బ్రేస్‌లెట్‌ను పోలీసులు గుర్తించి బాధితురాలికి భద్రంగా అప్పగించారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఫిబ్రవరి 5వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో రోడ్ నంబర్-1లో రూబీ స్టోన్ డిజైన్ కలిగిన సుమారు 1.5 తులాల బంగారు బ్రేస్‌లెట్‌ను కోల్పోయారు. ఈ విషయమై ఆమె వెంటనే కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించి, కేపీహెచ్‌బీ క్రైమ్ టీమ్ సాంకేతిక ఆధారాల సాయంతో బ్రేస్‌లెట్‌ను గుర్తించారు. అనంతరం దాన్ని బాధితురాలికి భద్రంగా అప్పగించారు. పోయిందని భావించిన తన బంగారు బ్రేస్‌లెట్‌ను తిరిగి అందుకున్న బాధితురాలు, వృత్తి నిబద్ధతతో పనిచేసిన కేపీహెచ్‌బీ పోలీసులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జగద్గిరిగుట్టలో హత్యాయత్నం కేసు

-ముగ్గురు నిందితుల అరెస్ట్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులను జగద్గిరిగుట్ట పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ఇలా ఉన్నాయి జీడిమెట్ల పరిధికి చెందిన రౌడీషీటర్ ప్రశాంత్ రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడడంతో పాటు, మరికొందరిని చంపుతామని బెదిరించిన ఘటనలో ఈ ముగ్గురు నిందితులు పాల్గొన్నారు. గ్రూపు తగాదాల నేపథ్యంలో తరచూ గొడవలకు పాల్పడుతూ స్థానికంగా భయాందోళనలు సృష్టిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన నిందితులుగా ఎర్పుల సాయికుమార్ అలియాస్ స్టోనర్ సాయి, వల్లపు సంపత్ కుమార్, మంజాల ఆదిత్యగా పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ వెంకటేశం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం.

పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలి.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్):మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న పరకాల మునిసిపల్ పరిధిలో సోమవారం రోజు సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పట్టణాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు.

## ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలి....
## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి



ఖమ్మం :లోకల్ గైడ్:ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన గోడ పత్రికలను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఆన్ లైన్ లో జరుగుతున్న మోసాల గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం మనం అధికంగా ఫోన్ ద్వారా లావాదేవీలు చేస్తున్నామని, సైబర్ నేరగాళ్ళు మన ఫోన్ నుంచి సమాచారం సేకరించి బ్యాంకులో ఉన్న డబ్బును దోచే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ప్రముఖ వైద్యులు, వ్యాపార వేత్తలు కూడా సైబర్ మోసాలకు గురయ్యారని అన్నారు. మన ఫోన్ పాస్ వర్డ్ 6 నెలలకు ఒకసారి మారుస్తూ ఉండాలని, ముఖ్యమైన ఖాతాలకు తప్పనిసరిగా 2 ఫ్యాక్టర్ అతెంటికేషన్ పెట్టాలని, కె.వై.సి. వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్.ఎం.ఎస్. లో వచ్చే ఫ్రాడ్ లింకులను మనం క్లిక్ చేయవద్దని, ఫోన్ కాల్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టి.పి, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికి ఇవ్వవద్దని అన్నారు. వాట్సాప్ ద్వారా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద మెసెజ్ చేస్తూ డబ్బులు అడుగుతూ మోసం చేస్తున్నారని, మనం ఒకరికి డబ్బులు పంపే ముందు ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలని అన్నారు.ఫోన్ లో అడ్డమైన యాప్ లను డౌన్ లోడ్ చేయవద్దని, యాప్ లకు అనుమతులు ఇచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మన కుటుంబానికి ఎటువంటి భీమా తీసుకోవాలి, మనం పెట్టుబడులు పెట్టే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మన ఇంటిలో ఉన్న వృద్ధులను కూడా సైబర్ నేరాల పట్ల జాగృతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, ఎల్డిఎం ఏ. రవిప్రసాద్, టిజిబి రీజనల్ మేనేజర్ ఏ. ప్రసన్న కుమార్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీ రామ్ బరన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో ఆర్.సుహాసినికి పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గణితంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డీ)ని విజయవంతంగా పూర్తిచేసిన డాక్టర్ ఆర్. సుహాసినిని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అభినందించింది. 'నానోపార్టికల్స్ తో కూడిన సాగే షీటుపై మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్ డీ) మైక్రోపోలార్ ద్రవ ప్రవాహంపై ఒక సంఖ్యా అధ్యయనం' అనే శీర్షికతో ఆమె పరిశోధన చేసినట్టు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇది న్యూటోనియన్ కాని ద్రవ గతిశాస్త్రం, వేడి, ద్రవ్యరాశి బదిలీ దృగ్విషయాల అధ్యయనానికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ పరిశోధన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధన పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు మార్గదర్శనంలో నిర్వహించి నట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం మాగ్నెటో- మైక్రోపోలార్ నానోఫ్లూయిడ్ ప్రవాహంపై వివిధ భౌతిక పారామితుల ప్రభావాలను విశ్లేషించడానికి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించిందని, ధృవీకరించిన ఫలితాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న సాహిత్యంతో దగ్గరగా ఉన్నాయన్నారు. డాక్టర్ సుహాసిని విజయవంతంగా డాక్టరేట్ డిగ్రీకి అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులు తదితరులు ఆమెను హృదయ పూర్వకంగా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో డ్రైనేజీ సమస్యపై
## హెచ్‌ఎంవీఎస్ఎస్‌బీకి పాపిరెడ్డి కాలనీ వాసుల వినతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందనగర్ పాపిరెడ్డి నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న డ్రైనేజీ పనుల వల్ల మురుగు నీరు గోపి చెరువులోకి చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు హెచ్‌ఎంవీఎస్ఎస్‌బీ హఫీజ్‌పేట్ డివిజన్ అధికారులకు పాపి రెడ్డి నగర్ వాసులు వ్రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. గోపి చెరువులోకి పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల మురుగు నీరు చేరడంతో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి దోమల బెడద అధికమైందని, దీని వల్ల స్థానికులు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని వారు తెలిపారు. డ్రైనేజీ పైపులైన్ పనులను సక్రమంగా పూర్తి చేసి, చెరువులోకి మురుగు నీరు చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంవీఎస్ఎస్‌బీ అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని పాపిరెడ్డి నగర్ వాసులు డిమాండ్ చేశారు.

## పతంగి గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం




వికారాబాద్,లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎంఐఎం పార్టీ గుర్తుకు ఓటు వేసి 4 వార్డు అభివృద్ధి సాధిద్దామని వికారాబాద్ మున్సిపాలిటీ ఎమ్ఐఎంపార్టీ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ బ్రదర్ ఇక్బాల్ వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం కాలనీలో పర్యటిస్తూ ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఎంఐఎం పార్టీ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్, నాయకులు అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం చేపట్టారు. సయ్యద్ ఇక్బాల్ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత మాట్లాడుతూ....నిత్యం ప్రజల మధ్యలోనే ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని,ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి పని చేస్తానని హామీ ఇచ్చారు. పతంగి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఎంఐఎం అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ బ్రదర్ ఇక్బాల్ ఓటర్లను అభ్యర్థించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం :లోకల్ గైడ్:ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపి వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

-314 మందిపై కేసులు నమోదు






సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 314 మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు. వీరిలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) స్థాయిల ఆధారంగా కేసులను వర్గీకరించగా, ఎక్కువ మంది ప్రమాదకర స్థాయిలో మద్యం సేవించి వాహనాలు నడిపినట్టు తేలింది. వీరందరినీ చట్ట ప్రకారం కోర్టుకు హాజరుపరచను న్నట్లు తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరమని, అలా చేసి ప్రాణనష్టం జరిగితే భారతీయ న్యాయ సంహిత-2023 సెక్షన్ 105 కింద కఠిన చర్యలు తప్పవని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. వీకెండ్‌లలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెరుగుతుండటం ఆందోళనకరం. ద్విచక్ర వాహనదారులలో అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కఠిన చట్టాలు, కోర్టుల ద్వారా విధిస్తున్న శిక్షలు ప్రజలలో భయభ్రాంతి కాకుండా బాధ్యత పెంచాల్సిన అవసరం ఉంది. డ్రంక్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు నిరంతర తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కీలకం.

## అల్లూరి సీతారామరాజు జాతీయ పురస్కారం
## అవార్డు ప్రధాన ఉత్సవానికి.

ముఖ్యఅతిథిగా డాక్టర్ మూసా అలీ ఖాన్



మిర్యాలగూడ ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్ తెలంగాణ) మిర్యాలగూడ కు ఆహ్వానం ఫిబ్రవరి 11 బుధవారం 2026 విజయవాడ లో నిర్వహిస్తున్న నిర్వాహకులు డాక్టర్ శ్రీ మల్లాది ప్రసాద్ రావు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ మదర్ సర్వీస్ సొసైటీ ఎన్జీవో ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న గొప్ప కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందుకున్న శ్రీ మూసాఆలీ ఖాన్ మాట్లాడుతూనన్ను ఆహ్వానించిన ఆహ్వానితులకు నా హృదయపూర్వక అభినందనలు చాలా ఆనందంగా ఉంది. ఇది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, నా ప్రయాణానికి ఒక గొప్ప గౌరవం, ప్రోత్సాహం. నన్ను అభినందిస్తూ సోషల్ మీడియాలో అభినందించిన అభినందిస్తున్న ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు నన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ సోషల్ మీడియా ద్వారా నన్ను ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికి మూసా అలీఖాన్ మిర్యాలగూడ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా

కాంగ్రెస్ అభ్యర్థి సునీల్



నారాయణపేట ఫిబ్రవరి 9 :లోకల్ గైడ్: ఆదరించి గెలిపిస్తే అందుబా టులో ఉంటానని నారాయణ పేట మున్సిపల్ 1 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అన్వార్ సునీల్ ప్రజలకు విజ్ఞప్తి చేశా రు.సోమవారం వార్డులో భారీ ఎత్తున మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.వార్డులోనే ఉంటానని ప్రజల సాధక బాధలు తెలుసని ప్రజల సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా పని చేస్తా నని అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే అధికార పార్టీ అండతో అభివృద్ధి సాధిస్తానని అన్నారు

## అవకాశవాదులను ఓడించండి...బిజెపిని గెలిపించండి

బిబిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 9:లోకల్ గైడ్:మున్సిపల్ ఎన్నికల్లో అవకాశ వాదులను ఓడించి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవారంనారాయణపేట పట్టణంలోని15 వ వార్డు బిజెపి అభ్యర్థి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ నీ గెలిపించాలని భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ అవ కాశ వాదులు పట్టణాన్ని భ్రష్టు పట్టించారని అభివృద్ధి మరిచి అవినీతి పెంచేశారని అన్నా రు.ప్రజలు ఎవరు ప్రజల కోసం పనిచేస్తారు అని గుర్తిం చి అభివృద్ధి కోసం బీజేపీకి పట్టం కట్టాలని కోరారు.

## ఓటమి భయంతోనే జిల్లాల రద్దు పై సి ఎం ప్రకటన

సి ఎం.ద్వంద విధానాలు మానుకోవాలి

కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 9:లోకల్ గైడ్: మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే సి ఎం రేవంత్ రెడ్డి జిల్లాల పున ర్విభజన ఉండదని ప్రక టించారని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ సోమవారం విలే కరులతో మాట్లాడుతూ అన్నారు.కానీ జిల్లాల రద్దు ఉండదు కొత్త జిల్లాల ఏర్పాటు అసలే ఉండదని ప్రకటిస్తూనే సి ఎం ద్వంద విధానాలు పాటిస్తు న్నారని విమర్శించారు.పుణ విభజన లేదన్నప్పుడు అవసరమైతే అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పడంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు.నిజంగా చిత్త శుద్ధి ఉంటే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.కేవలం మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సి ఎం రేవంత్ అస్పష్ట ప్రకటన చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు.కానీ తను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం సగం వికారాబాద్ జిల్లా ఉండడంతో జిల్లాల పునర్విభజన తెరపైకి తెచ్చారని అన్నారు.తన నియోజకవర్గం కోసం జిల్లాల పునర్విభజన జరిగితే నారాయణపేట జిల్లా ప్రజలే కాకుండా తెలంగాణ అన్ని జిల్లాల్లో అగ్గిరాజుకుంటుందని స్పష్టం చేశారు.నారాయణ పేట జిల్లా ఊరికే రాలేదని ఈ జిల్లా ప్రజలంతా ఏకమై ఉద్యమిస్తే లాఠీ దెబ్బలు తింటే అప్పటి ప్రభుత్వం జిల్లాను ప్రకటించిందని అన్నారు.అలాంటి జిల్లాను ఎత్తివేస్తే సహించే ప్రసక్తే లేదని మళ్ళీ జిల్లా అగ్నిగుండంగా మారుతుందని కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.సి ఎం ద్వందనీతినీ ప్రజలు గుర్తించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో బీజేపీని గెలిపించాలని అప్పుడే జిల్లా నిలబడుతుందని,జిల్లా ఆస్పత్రి పట్టణానికి వస్తుందని కోరారు.

## కంపు కొడుతున్న మరుగుదొడ్లు.

- దుర్వాసనతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు.
- పట్టించుకోని ప్రిన్సిపాల్.
- గొట్లపల్లి ఆదర్శ పాఠశాలలో మరుగుదొడ్ల దుస్థితి.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు... త్రాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, యూనిఫార్మ్స్, ఇలా అన్ని రకాల సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంట్లో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు మరుగుదొడ్లు, త్రాగునీరు, తరగతి గదిలో లైట్లు, యూనిఫామ్స్ తదితర వసతులు మెరుగుపరిచేందుకు పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించింది. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు సరైన వసతులు అందకపోవడం ప్రభుత్వ ప్రగతికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి.ఫలితంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి ఆదర్శ పాఠశాల-కళాశాలలో మరుగుదొడ్లు, పాఠశాల తరగతి గదులు అస్తవ్యస్తంగా మారాయి. ముఖ్యంగా పాఠశాలలోని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా దుర్గంధం వాసనను వెదజల్లుతున్నాయి. దీంతో వాష్ రూమ్ కు వెళ్లలేక నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు.ఇందుకు సంబంధించి పలుమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యానికి విద్యార్థులు బలి పశువులవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే మరుగుదొడ్లను, తరగతి గదులను పరిశుభ్రం చేయాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!

చందాలు.. దందాలు చేస్తే..
కింద పడుద్ది జాగ్రత్త!

కారుకూతలు కూస్తే బొక్కలోకి
పంపడం ఖాయం

ఏదులాపురం మున్సిపల్
ఎన్నికల ప్రచార ముగింపు
సభలో మంత్రి పొంగులేటి
'స్ట్రాంగ్ వార్నింగ్'



ఎదలాపురం :లోకల్ గైడ్:ఏదులాపురం : "రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

### దందాలకు కాలం చెల్లింది..

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

### అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్ల అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.

### ఏప్రిల్‌లో 'ఇందిరమ్మ' ఇళ్లు..

వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.



## సురేష్ నాయక్ ను గెలిపిస్తే 50 శాతం రాయితీ.
## వార్డు ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించిన విఠల్ నాయక్.



లోకల్ గైడ్/ తాండూర్: ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సురేష్ నాయక్ ను గెలిపిస్తే వినాయక ఫంక్షనల్, హాస్పిటల్ , నర్సింగ్ కళాశాలలో 50 శాతం ఫీజు మినహాయింపు ఉంటుందని... ఫలితంగా నిరుద్యోగ యువతకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పిస్తామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విట్టల్ నాయక్ వెల్లడించారు. సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 14 సంవత్సరాలు పోరాటం చేశాం. ఉద్యమాలు మాకు కొత్త ఏం కాదు. పలుమార్లు జైలు జీవితం సైతం గడిపాము. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. వార్డు ప్రజలు మీ అమూల్యమైన ఓటు ద్వారా మా అల్లుడు సురేష్ నాయకును భారీ మెజారిటీతో గెలిపిస్తే వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య
## (ఏ ఐఎఫ్ డిఎస్) ఆధ్వర్యంలో

-అమరజీవి తాండ్ర కుమార్ స్మారక క్రీడ ఉత్సవాలు ఘనంగా ముగింపు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ శ్రీ చైతన్య క్రీడాల మైదానంలో ఫిబ్రవరి 6,7,8, 2026తేదీలలో అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక క్రీడా ఉత్సవాలలో ఆటల పోటీలో ఆసక్తితో ఉత్సాహంతో కబడ్డీ 17, క్రికెట్ 17 జట్టులో పాల్గొని ఈ మూడు రోజులు ఉత్సాహంగా పాల్గొని ఆడి వారి వారి క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. క్రికెట్ లో 16 టీమ్స్ నీ జయించి కామ్రేడ్స్ ఎలెవన్ జట్టు మొదటి స్థానంలో నిలిచింది కబడ్డీలో 16 జట్టులను జయించి మియాపూర్ న్యూ కాలనీ విజేతలుగా నిలిచారు. విజేతలకు హైకోర్టు అడ్వకేట్ ఏ జి పి తాండ్ర రమేష్ మరియు ఇస్లావత్ దశరథ్ నాయక్ యం సిపిఐ(యు) మియాపూర్ కార్యదర్శి ట్రోఫీలు, నగదు బహుమతి అందచేశారు కార్యక్రమానికి హాజరైన అతిథుల కనకమడి సురేందర్ గౌడ్ టీపీసిసి లీగల్ సెల్ కన్వీనర్, ప్రముఖ న్యాయవాదులు శివ, కృష్ణ,తాండ్ర వేణు ,రాజశేఖర్, సి పి ఎం నాయకులు కృష్ణమ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఇతర బహుమతులు అందచేశారు. నిర్వాహకులు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ కన్వీనర్ ఎం శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక క్రీడా ఉత్సవాలకు ముగింపు కార్యక్రమానికి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి మాట్లాడుతూ క్రీడాల వల్ల కొత్త వ్యక్తులను కలిసి స్నేహ బంధాన్ని బలోపేతానికి, సామాజిక నైపుణ్యాన్ని పెంపొదించడానికి అలాగే క్రీడాల వల్ల మానసిక ఒత్తడికి తగ్గించి, ఆందోళన నుండి ఆత్మవిశ్వాసా న్ని రూపొందించబడుతుంది, క్రీడాల వలన చదువుపైన ఏకాగ్రత పెరుగుతుంది, నాయకత్వ లక్షణాలు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది, అలాగే క్రీడల వల్ల, మానసికంగా ఉల్లాసం,శరీర ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, స్నేహబంధం, సామాజిక మాధ్యమాలకు ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండడం విద్య ప్రయోజనాలు, అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడాల ద్వారా భవిష్యత్ మంచి ఉంటుందని , మియాపూర్ డివిజన్ లో మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో, యంసిపిఐయు (యు )గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు యార్లగడ్డ రాంబాబు, మహిళా సంఘ నాయకులు జి శివాని, ఎండీ సుల్తానా బేగం, రజియా బేగం, శ్రీలత, పార్టీ సభ్యులు ఎం రాములు, విద్యార్థి సంఘం నాయకులు అరుణ్, రాజు, రాంబాబు, సురేష్, నవీన్ మరియు క్రీడాకారులు యువకులు స్థానిక ప్రజలు బారి ఎత్తున్న హాజరై వీక్షించారు.

## దయాకర్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



వికారాబాద్, లోకల్ గైడ్ ఎస్సీ ఎస్టి కమిషన్, మానవ హక్కుల కమిషన్ లను ఆశ్రయించిన బాధితులు తమ కూతురు మరణానికి కారణం అయినా బిఆర్ఎస్ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అనూష తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు సోమవారం అంబేద్కర్ ప్రజా సంఘం అండతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ లలో వారు దయాకర్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదులో వివరాల ప్రకారం పెద్దెముల్ మండలం, చైతన్య నగర్ కు చెందిన మాదాసు లక్ష్మి కిష్టయ్య దంపతులు వారి కుమార్తె అనూష (14) తో కలిసి గత కొంతకాలంగా నవాబ్ పేట్ మండలం ముబారక్ పూర్ గ్రామంలో దయాకర్ రెడ్డి వద్ద పొలం పనులు చేస్తూ అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో గత జనవరి 28వ తేదీ పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్ పై వెళుతుండగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జరిగిన ప్రమాదంలో అనూష అక్కడికక్కడే మరణించింది. 14 సంవత్సరాలు నిండని అనూషను బలవంతంగా దయాకర్ రెడ్డి పని చేయించుకోవడం వల్లనే ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మమత అనే మరో మహిళ కాలు విరిగింది. ప్రమాదం జరిగిన నాటి నుండి మమత తో పాటు మరో ముగ్గురిని దయాకర్ రెడ్డి రహస్య ప్రదేశంలో బంధించి వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ సంఘటనలో తనకు అనుకూలంగా చెప్పాలని వేధిస్తుంటే అతని నిర్బంధంలో ఉన్న గంగమ్మ అనే మహిళ తప్పించుకుని గ్రామానికి చేరుకుంది. తమకు అతను ఇచ్చే కూలీ డబ్బులు సరిపోవని వాటిని పెంచాలని, లేకుంటే వారి గ్రామానికి వెళతామని చెప్పిన వారి కులాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకొని బెదిరించి పనులు చేయించుకునేవాడు. ఈ విషయంలో పోలీసులు ప్రమాదంగా మాత్రమే కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఒక ఎస్టీ బాలిక బాల కార్మికురాలితో పని చేయించుకోవడం నేరమనే విషయాన్ని వారు పరిగణలోకి తీసుకోలేదు. పైగా ట్రాక్టర్ డ్రైవర్ వెంకట్ రెడ్డి పై మాత్రమే కేసు నమోదు చేశారు. కానీ ఈ ఘటనకు పూర్తి బాధ్యుడు దయాకర్ రెడ్డి. అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, బాల కార్మికురాలితో పని చేయుచున్నందుకు కేసు నమోదు చేయాలని, అతని నిర్బంధంలో ఉన్న మరో ముగ్గురిని విడిపించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ చట్టాలను ఉల్లంఘించి బాల కార్మికులతో పని చేయించుకుని, ఆమె మరణానికి కారణం అయినా దయాకర్ రెడ్డి పై ఖచ్చితంగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు పేదవారి సంక్షేమం కోసం పనిచేయాలని, సంపన్నులకు అండగా నిలుస్తూ పేదలకు అన్యాయం చేయకూడదని అన్నారు. దయాకర్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసే వరకు న్యాయబద్ధమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్, చైతన్య నగర్ గ్రామస్తులు బుచ్చయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ కి మన ఓటు దేశం కోసం ధర్మం కోసం,
## 41వ డివిజన్ ప్రగతి ప్రణాళిక మనందరి భవిష్యత్తు.

బిజెపి రాష్ట్ర ఫిషరీ సెల్ కో కన్వీనర్ ఎల్ వి రమణ ముదిరాజ్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్).41వ డివిజన్ బిజెపి అభ్యర్థి యానాల కర్ణాకర్ రెడ్డిని గెలిపించి 41 డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుకుందామని బిజెపి రాష్ట్ర ఫిషరీస్ సెల్ కో కన్వీనర్ రమణ ముదిరాజ్ కోరారు. 41 వ వార్డు పద్మావతి కాలనీ. రైల్వే కోటర్స్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వారుమార్పు మాటల్లో కాదుడ మన డివిజన్ నుంచే ప్రారంభం కావాలి.కేవలం ఓటు కాదు అభివృద్ధికి సరైన దిశానిర్దేశం అవసరం అన్నారు. విద్య , యువతడిజిటల్ స్టడీ హాల్స్, ఉచిత హై-స్పీడ్ వై ఫై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్స్, కెరీర్ గైడెన్స్ , ఉద్యోగ మార్గదర్శకం అన్నారు. మహిళా సాధికారతకుట్టు మిషన్లు, హ్యాండీక్రాఫ్ట్స్, స్వయం ఉపాధికి శిక్షణ ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాది అన్నారు . వృద్ధులు & పెన్షనర్లుడివిజన్ పరిధిలోనే సమస్యల పరిష్కారం, వైద్య శిబిరాలు, గౌరవప్రదమైన సేవలు. అన్నారు. రైల్వే క్వార్టర్కాలనీ సమస్యలకు తక్షణ పరిష్కారం, రామాలయానికి ధూపదీపనైవేద్యాలు సకాలంలో, రామాలయ అభివృద్ధి; రైల్వే పార్క్ & వాకింగ్ ట్రాక్ను కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు . పద్మావతి కాలనీపార్క్ను మోడల్ పార్కుగా అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, మహిళల కోసం స్కిల్ డెవలప్మెంట్ & శిక్షణ కేంద్రం చేస్తామన్నారు . సంస్కృతి & ధర్మంభజనకోలాటం శిక్షణ, సాయంత్రం ధార్మిక కార్యక్రమాలు, పిల్లలుయువతకు సాంస్కృతిక అవగాహన ఏర్పాటు చేస్తామన్నారు . ఆరోగ్యం & ఉపాధిప్రకృతి వైద్య శిబిరాలు, ఆరోగ్య సదస్సులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామన్నారు . భద్రతరైల్వే స్టేషన్ సమీప కాలనీల్లో సీసీటీవీ కెమెరాలు, ప్రతి రోడ్డుకు ఒక కెమెరా, పోలీస్ సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ. ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు శ్రీనివాస కాలనీప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల మంజూరు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి కల్పన అవకాశామన్నారు. బలమైన నాయకత్వం , కేంద్ర ప్రభుత్వ నిధులు , వేగవంతమైన అభివృద్ధి. చేస్తామన్నారు. అభివృద్ధి హామీ కాదుడ బాధ్యత. అని, ప్రజలతో ఎప్పుడూ అందుబాటులో ఉండే సేవా నాయకత్వం బిజెపిది అన్నారు .

## సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ బాసు నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో నూతన సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సిద్దాపూర్ గ్రామంలో మరియు చింతగట్టు తండాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగింది




అనంతరం సర్పంచ్ బాసు నాయక్ మాట్లాడుతూ.. సిద్దాపూర్ గ్రామపంచాయతీ ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో యువకులు గ్రామస్తులు తమ సలహాలు సూచనలు అందించాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న ప్రతి సమస్యను ప్రజలతో మరియు గ్రామ పెద్దలతో కలిసి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విస్లావత్ బాసు నాయక్ మరియు పంచాయతీ కార్యదర్శి ఖాజా, ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య వార్డు సభ్యులు కయ్యుం, ఒడ్డే శివానంద్, మల్లేశ్, కవితా, స్రవంతి, జ్యోతి,పిప్పల గణేష్, కిషన్, దిబ్బల జ్యోతి మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో కేబుల్ ఆపరేటర్ మృతి



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 9 : సింగరేణి మండల కారేపల్లి కేంద్రానికి చెందిన కేబుల్ ఆపరేటర్ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం ఇల్లెందులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి రజక బజారుకు చెందిన జూపల్లి లాలయ్య (41) ఇల్లెందు మండలంలో కేబుల్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. ఇల్లెందు కరెంట్ ఆఫీస్ సమీపంలో ఖమ్మం ప్రధాన రహదారి పక్కన డిష్ కేబుల్ విద్యుత్ స్తంభాల పైనుండి లాగే క్రమంలో కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. లాలయ్యకు భార్య, నలుగురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఇల్లెందు పోలీసులు చేరుకొని మృతదేహాన్ని ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే లో సత్తా చాటిన మ్యాగ్నెట్ స్కూల్ విద్యార్థులు

అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ వాజిద్ పాషా కరాటే మాస్టర్ నరేందర్ నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ పట్టణంలోని వీ కన్వెన్షన్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పట్టణంలోని మ్యాగ్నెట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను



కనబరిచారు. యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఛాంపియన్షిప్లో గెలుపొందిన విద్యార్థులు జస్వికా రాథోడ్, శాన్విక రాథోడ్, అన్విక, శ్రీజ, దివిష, ధాత్రి, పూజిత, సాయి తేజ,రిజ్వాన్, సాత్విక్, శివాజీ, అఖిల్, తదితరులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు మాగ్నెట్ స్కూల్ కరస్పాండెంట్ ఎండి వాజిద్ పాషా, కరికులం డైరెక్టర్ వినోద్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ ఆనంద్ మరియు వైస్ ప్రిన్సిపాల్ ఆసిఫ్ విద్యార్థులను అభినందించారు.

## ప్రజల నమ్మకమే బలం అభివృద్ధే లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ మాత్రమే నిజమైన అభివృద్ధిని అందించగలదు

అందరి పార్టీ కాంగ్రెస్ పార్టీ

18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జమాల్పూర్ సంతోషి



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ మున్సిపల్ 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జమాల్పూర్ సంతోషి గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు .వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని తెలిపారు. ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని, 18వ వార్డు సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తాగునీటి సమస్య, డ్రైనేజ్, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామని జమాల్పూర్ సంతోషి తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 11న సెలవు

కలెక్టర్ పట్నాయక్



నారాయణపేట ఫిబ్రవరి 9లోకల్ గైడ్/ నారాయణపేట మున్సిపల్ , మక్తల్ కోసిగీ, మద్దూరు ,మునిసిపాలిటీల ఎన్నికలకు నోటిఫై చేసిన ప్రాంతాలలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజున ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సిక్త పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ స్టేషన్ లు ఉన్నఅన్ని ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థల భవనాలు , పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఇతర భవనాలలో పోలింగ్ ముందు రోజున ఫిబ్రవరి 10 వ తేదీ న, పోలింగ్ రోజు అంటే ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా పాటించాలని ఉత్తర్వులు జారీ చేశారునారాయణపేట మున్సిపల్ , మక్తల్ కోసిగీ,మద్దూరు మునిసిపాలిటీల ప్రాంతాలలో ఎన్నికలకు నోటిఫై చేయబడిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థలకు ఆ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి వీలుగాస్థానిక సెలవుగా ప్రకటించారు. నారాయణపేట జిల్లా మున్సిపల్ , ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన నారాయణపేట,మక్తల్ కోసిగీ,మద్దూరు, మునిసిపాలిటీ ప్రాంతాలలో, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం, 1988 ప్రకారం, పోలింగ్ రోజు అంటే పోలింగ్ రోజున ఫిబ్రవరి 11 న సెలవు దినంగా ప్రకటించారు.

## ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తా

బిజెపి అభ్యర్థి మల్లేష్



నారాయణపేట ఫిబ్రవరి 9:లోకల్ గైడ్/ ఆదరించి గెలిపిస్తే సేవకుదిగా గా అభివృద్ధి కోసం పని చేస్తానని నారాయణపేట మున్సిపల్ 7వ వార్డు బిజెపి అభ్యర్థి డి.మల్లేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవారం వారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించా రు.మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అందుబా టులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొ ద్దని కోరా రు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావ చ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

## కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోవద్దు...
## అండగా ఉండే వారిని గెలిపించండి

బిజెపి అభ్యర్థి నందు నామాజీ




నారాయణపేట ఫిబ్రవరి 9లోకల్ గైడ్/ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీరిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని అండగా ఉండే వారిని గెలిపించండనీ నారాయణపేట మున్సిపల్ 22వ వార్డు బిజెపి అభ్యర్థి మాజీ వైస్ చైర్మన్ బిజెపి నందు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవారం వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతో మంత్రు లు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తా మని జూటా మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారాయణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణంలోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజమెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి నీ ఆదరించాలని కోరారు.

# పోలింగ్ నిర్వహణ తీరు తెన్నులపై నిశిత పరిశీలన జరపాలి

మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్.




నారాయణపేట ఫిబ్రవరి 9:లోకల్ గైడ్/ మున్సిపల్ ఎన్నికలలో కీల కమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి శిక్షణ కార్యక్రమానికి హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 9 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా ?లేదా ? అనేది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా ?లేదా ? అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేవా ? అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్ మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అనేది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆమె హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవ్వరూ పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపిక లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు ఆమె సూచించారు. శిక్షణ తరగతుల్లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మున్సిపల్ ప్రత్యేక అధికారులు రాజేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పి ఆర్ టి యు ధ్యేయం

జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 9లోకల్ గైడ్/ ఉపాధ్యాయుల సంక్షేమమనే పి ఆర్ టి యు ధ్యేయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం పి అర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు పి ఆర్ టి యు టీఎస్ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఆర్టియుటిఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆదర్శ బిఈడి కాలేజీ ప్రాంగణంలో పి అర్ టి యు వ్యవస్థాపకులు సామాల యాదగిరి చిత్రపటం కు పూలమాల లు వేసి పి ఆర్ టి యు టి ఎస్ పథకావిష్కరణ చేశారు. తర్వాత జిల్లాలో సంఘం కోసము పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయులకు ప్రస్తుతము పనిచేస్తున్న కొంతమందికి సన్మానము చేశారు. . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు భావజాలమని ఈ సంఘానికి కుల, మత, ప్రాంతా, సబ్జెక్టు లాంటి వ్యక్తిగత విషయాలకు పోకుండా కేవలం ఉపాధ్యాయుల సంక్షేమము, వారి ఆర్థిక స్థితిగతులు పెంపొందిస్తూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం పిఆర్టియు అని అన్నారు. ఇప్పటివరకు బతకలేని బడిపంతులు అనే నానుడి నుండి బతుకు నేర్పే వాడే బడిపంతులని సమాజానికి తెలియజేస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి సమాజంలో ఉపాధ్యాయుడిని గౌరవప్రద స్థానంలో ఉంచడానికి గత 50 సంవత్సరాలుగా ఈ సంఘం పనిచేస్తుందని భవిష్యత్తులో ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు సమయానికి రావడం కోసం కృషి చేస్తుందని ముఖ్యంగా ఉపాధ్యాయుల పాలిట పెను శాపం గా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఏ ప్రభుత్వాన్ని అయినా ఎదిరించే విధంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు టెట్ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో ఉన్న సమస్యలను సంఘం ఏ విధంగా పరిష్కరించిందో కులం కుశంగా వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బి నరసింహారెడ్డి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం రఘువీర్, ఎం జనార్ధన్, సత్యనారాయణ రెడ్డి, రమేషు,నరసింహారెడ్డి, భాస్కర్, సూర్యప్రకాష్, గోపాల్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, రాజేంద్ర బాబు రిటైర్డ్ ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, రమేష్ శెట్టి,చందులాల్,శ్రీనివాస్ రెడ్డి,ఎల్లప్ప, రమేష్, వసంత్ రావు, బాలవీర్,వేణు గోపాల్, నర్సిములు,పిఆర్టియు నాయకులుసునంద, గీత భాయి, సత్య నారాయణ, రమేష్, గఫార్, ఫజల్, రాజు నాయక్, రామ్ కిరణ్, శ్రీనివాస్, అరవింద్ కుమార్, ప్రకాష్, అనిల్ కుమార్, బాలాజీ, మహేష్, తిప్పన ఉపాధ్యాయులు వందమందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో ఇద్దరిని అభ్యసిస్తున్న 10 వ తరగతి విద్యార్థులకు అవగాహన




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 9.(లోకల్ గైడ్)గిరిజన సంక్షేమ శాఖ నల్లగొండ డివిజన్ లోని నాలుగు విద్యాసంస్థలు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు యందు విద్య నాభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్సి 2026 విద్య పరీక్షల పై అవగాహన , మోటివేషన్ తదితరులను ప్రభుత్వం గిరిజన బాలుర వసతి గృహం నల్లగొండ యందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శత్రు నాయక్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో పదవ తరగతిలో పరీక్షలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయా సబ్జెక్టులపై, సబ్జెక్టు నిపుణులు మెలకువలు నేర్పించారు. ఇంపాక్ట్ ఆర్గనైజేషన్ వారు పి. రవికుమార్, కె .సాయి కిరణ్ పాల్గొని విద్యార్థులకు ట్రేస్ మేనేజ్మెంట్ పై పరీక్షల్లో కలిగే పోబియా పై నివృత్తి చేశారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీరిత సాధిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏటిడిఓ, ఏసి ఎంఓ,, స్ఫూర్తి ఆఫీసర్, ప్రధానోపాధ్యాయులు వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం విజయవంతంగా ముగింపు

### వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయి...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్):మేరా యువ భారత్ వరంగల్, యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమం ఈ నెల 5 నుంచి 9 వరకు హనుమకొండ బాలసముద్రంలోని యూత్ హాస్టల్లో విజయవంతంగా జరిగింది అన్నారు .సోమవారం రోజు నిర్వహించిన ముగింపు సమావేశానికి వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అంతర్రాష్ట్ర సమ్మేళనంలో కేరళ రాష్ట్రానికి చెందిన 37 మంది యువతీ-యువకులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను అవగాహన చేసుకోవడం, చారిత్రక ప్రదేశాల సందర్శన ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం, ఇతర రాష్ట్రాల యువత తమ సంస్కృతి-సంప్రదాయాలను స్థానిక యువతకు పరిచయం చేయడం, జాతీయ సమైక్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్పాయి మాట్లాడుతూ, విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశంలో యువత దేశభక్తి భావంతో జాతీయ సమైక్యతను బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. యువత నైతిక విలువలను నేర్చుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా సేవ రంగాలపై కూడా యువత దృష్టి సారించాలని చెప్పారు. విద్యా, వైద్య రంగాల్లో యువత మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మాట్లాడుతూ యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, సాంఘిక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉందని, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మొబైల్ అడిక్షన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్



దెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ ఆధ్వర్యంలో నడపబడుతున్న జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఖాజా మసియోద్దీన్ మాట్లాడుతూ యువత నైపుణ్యాలను అలవర్చుకుంటేనే భవిష్యత్ లో ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు.అనంతరం కేరళ రాష్ట్రం నుండి పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు, మెమెంటోలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వరంగల్ ఉప సంచాలకులు చింతల అన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపేల్లి మధు, సూపరింటెండెంట్ దేవి లాల్, ఖమ్మం సూపరింటెండెంట్ భాను, జన శిక్షణ సంస్థాన్ ప్రతినిధి డా. తిరుపతి, మై భారత్ వాలంటీర్లు వెల్దండ సురేష్, నవీన్ యాదవ్, వస్థల్య, హార్షిని కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు, స్థానిక యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో కాంగ్రెస్ భారీ ర్యాలీ..

### ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..

### భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు మరియు ప్రజలు



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో షాద్నగర్ నలుమూలలా ఉన్న కాంగ్రెస్ దండులు కదిలి ముందుకు రావడంతో రహదారులు జన సంద్రమయ్యాయి.. చూపర్లను ఆశ్చర్యానికి గురిచేశాయి.. కాంగ్రెస్ బలాన్ని, పలగాన్ని చూపిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ముందుకు కదలగా వారి వెంట మువ్వన్నెల జెండాల రెపరెపలతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు షాద్ నగర్ పట్టణంలో పురపాలిక ఎన్నికల ప్రచారపు చివరి రోజున కాంగ్రెస్ జన ప్రభంజనం.. చివరి రోజున ర్యాలీ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు తరలి వచ్చారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా జయ జయ నినాదాలు చేస్తూ రహదారిపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ భారీ ర్యాలీలో కాంగ్రెస్ నేతల ఆటపాటలు, జెండాల రెపరెపలు, నినాదాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 28 వార్డులలో గత కొన్ని రోజులుగా తన వ్యూహరచనల ద్వారా పార్టీకి అనుకూలమైన పరిస్థితులు తీసుకువచ్చి విజయాన్ని ఖాయం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందుకు సంకేతంగా చివరి రోజున ఈ భారీ ర్యాలీ నిర్వహించి అందరి దృష్టిని తన వైపుకు తిప్పుకున్నారు. భారీ ఎత్తున హాజరైన జనం కూడా కాంగ్రెస్ కు జేజేలు కొట్టారు. అత్యంత విజయవంతంగా కార్యక్రమం పూర్తయింది. ఇది కాంగ్రెస్ సాధించబోయే ఘనవిజయానికి సూచనగా అనిపించింది.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రచారంలో ఏవార్డుకు వెళ్లినా ప్రజల నుంచి విపరీతమైన స్పందన వచ్చిందని అన్నారు. గత రెండేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి చేరగని ముద్రవేశాయని, భవిష్యత్తులో అన్ని వార్డులలోనూ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలే ఆ పార్టీకి విజయాన్ని అందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.



### మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి మాట్లాడుతూ..

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురేలేదని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని స్పష్టమవుతుందని వెల్లడించారు. అభ్యర్థులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి మన్నలు అందుకున్నారని ప్రశంసించారు. ఘనవిజయం సాధించిన తర్వాత తిరిగి కృతజ్ఞతాపూర్వకంగా భారీ ర్యాలీ చేపట్టాలని ఆయన సూచించారు.

### ఉత్సాహంలో కాంగ్రెస్ అభ్యర్థులు

షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అధికార పార్టీకి చెందిన 28 మంది అభ్యర్థులు విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ముమ్మర ప్రచారం చేపట్టిన అభ్యర్థులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రచారంలో ముందడుగు వేశారు. ప్రతిపక్షాలు ఇతర అభ్యర్థుల కన్నా ముందంజలో ఉన్నారు. ప్రచారం చివరి రోజు భారీ ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఇంత పెద్ద భారీ ర్యాలీ చూసి పట్టణ ప్రజలు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. షంషేర్ శంకర్ అంటూ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు..

# నల్లగొండ అభివృద్దే నా ధ్యేయం. పేద ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు

### వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాను.

### నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ కు పట్టం కట్టాలి

### అభివృద్ధిని కోరుకునే వారంతా చెయ్యి గుర్తుకు ఓటు వేయాలి .

### నల్లగొండ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరి చేయిస్తా.

### పూటకోపాటి మారే వారిని గెలిపిస్తే మనకే నష్టం.

### రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

### చివరి రోజు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో విస్తృత ప్రచారం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 .(లోకల్ గైడ్).నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు .ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 14, 15, 16,17, 3 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా మిగిలి ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డును పూర్తి చేయడంతో పాటు సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దారని అన్నారు.డివిజన్లో ప్రతి కాలనీకి 24 గంటలు తాగునీరు వచ్చే విధంగా ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని మరోసారి మంత్రి స్పష్టం చేచేశారు.పూటకో పార్టీ మారే వాళ్లను, ఇతర పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకే నష్టం జరుగుతుందని అన్నారు .నల్లగొండలో మున్సిపల్ కార్పొరేషన్ గా చేసుకున్నందున కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వస్తాయన్నారు .దీంతో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకోవచ్చని పేర్కొన్నారు .ఇప్పటికే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 2,200 కోట రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అన్ని డివిజన్లో ఇచ్చిన హామీలన్నిటిని కచ్చితంగా అమలు చేస్తానని స్పష్టం చేశారు .నేను పేదోళ్ల మనిషినని, ఇచ్చిన మాట తప్పని పేర్కొన్నారు .నల్లగొండ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపించి మోసపోవద్దని కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారు డివిజన్లోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు వీలుంటుంది అన్నారు .ఇతర పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిస్తే వారితో ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు.చర్లపల్లి, ఆర్జాల బావి, పాతపల్లె, శేషమ్మ గూడెం గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటన్నింటినీ పరిష్కరించే బాధ్యత నాదేనని అన్నారు .మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలంతా చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించాలని కోరారు .ఇక్కడి పార్టీ అభ్యర్థుల గెలుపు రికార్డు స్థాయిలో ఉండాలని, అది ప్రజల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు .నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ప్రశాంతంగా ఉండాలన్న, అన్ని రంగాలలో అభివృద్ధి కావాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు .ఈ ప్రచార కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, 14వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బొజ్జ శంకర్, 15వ డివిజన్ అభ్యర్థి పెరిక నాగరాజు, 16వ డివిజన్ అభ్యర్థి పెరిక స్వాతి వినాయక రాజు (చిట్టి), 17వ డివిజన్ అభ్యర్థి జేరిపోతుల అశ్విని భాస్కర్ గౌడ్, 3వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గాలి వినోద, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, పలువురు మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆదర్శ తాండూరుగా తీర్చిదిద్దుదాం.

### - కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించండి.
### - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.




లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ నియోజకవర్గాన్ని శుభ్రత, విద్య, ఆరోగ్యం,వంటి మౌలిక సదుపాయాలతో ముందుకు తీసుకెల్లి ఆదర్శ తాండూర్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గెలిచిన రెండు ఏళ్లలో తాండూరులో ఉన్న ప్రధాన సమస్యలు చిలకవాగు, గొల్ల చెరువు, కాగ్నినది, తాండూర్ హైదరాబాద్ రహదారి వంటి ప్రధాన సమస్యలను తీర్చామన్నారు.ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. త్వరలోనే భూ యాజమానులక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ. 25 కోట్లు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. కావున తాండూర్ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, హరే కృష్ణ భాయి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మురళి గౌడ్, అబ్దుల్ రాహుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## అదిరిన ఆఖరి రోజు ప్రచారం.

**ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి కంచర్ల కృష్ణారెడ్డి తో కలిసి కంచర్ల భూపాల్ రెడ్డి... పలు డివిజన్లలో రోడ్ షోలు కార్నర్ మీటింగ్ లు.. అడుగడుగున జనప్రభంజనం.. ప్రజలలో ఆలోచన రేకెత్తించిన కంచర్ల ప్రసంగాలు.. కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ల మీద ఉన్న వ్యతిరేకత బి ఆర్ ఎస్ కు కలిసొచ్చే అవకాశం.ముస్లిం ఓటర్లు ప్రభావిత ప్రాంతాలలో.. అనూహ్య ప్రజాదరణ. ప్రతి డివిజన్లోనూ కాంగ్రెస్ తో ఢీ అంటే ఢీ... సుడిగాలి పర్యటనలు చేస్తూ నల్లగొండ ఓటర్ లను... ఆకర్షించిన కంచర్ల..**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 9..(లోకల్ గైడ్) నల్లగొండ నగర పాలక సంస్థ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు, 17, 11,13,6,30,31,32,33, 35, డివిజన్ లలో.. సుడిగాలి పర్యటన జరిపారు.. అన్ని డివిజన్లలోనూ.. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని...బిఆర్ఎస్ పార్టీకి తమ మద్దతు పలికారు. కంచెర్ల ప్రచారం చేసిన అన్ని డివిజన్లోనూ.. కోలాటాలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కంచర్ల తమ ప్రసంగాలలోతాను శాసనసభ్యునిగా కేసీఆర్ నాయకత్వంలో .. నల్లగొండకు 1500 కోట్ల రూపాయల నిధులు తెచ్చి.. నల్లగొండ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని,ఆ అభివృద్ధి మీ కళ్ళ ఎదుట కనిపిస్తున్నదని... కానీ గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక మంత్రి, నల్లగొండ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, పైగా తాము మంజూరు చేయించిన, నల్లగొండ అభివృద్ధి నిధులను, ప్రాధాన్యత లేని పనులకు మళ్ళించి వారి అనుయాయులకు కాంట్రాక్టు ఇప్పించుకున్నారని, దానితో ఉదయసముద్రం ట్యాంక్ బండ్ గా అభివృద్ధి,చారిత్రాత్మక పానగల్ దేవాలయల అభివృద్ధి, శిల్పారామం, నల్లగొండ గడియారం సెంటర్ లో కళా భారతి నిర్మాణాలు ఆగిపోయావని,అందుకే నల్లగొండ అభివృద్ధి ని కాంక్షించే ప్రజలందరూ అలోచించి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.

## జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ అవగాహన సదస్సులు



పెద్దపల్లి .ఫిబ్రవరి :9 .(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా లోని అన్ని ప్రభుత్వ షెడ్యూల్ కులముల వసతి గృహాల పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ప్రేరణ మరియు అవగాహన తరగతులు నిర్వహించడం జరిగిందిఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల సమీకృత వసతి గృహంలో ప్రభుత్వ వసతి గృహాల పదవ తరగతి విద్యార్థుల విద్యార్థులకు ప్రేరణ మరియు అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ షెడ్యూల్ కులాల వసతి గృహాల యొక్క పదో తరగతి చదువుతున్నటువంటి బాలికలు మరియు బాలురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో శారదా మేడం గారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కని ప్రణాళికతో అవగాహనతో ఆత్మవిశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా చదివినట్లయితే అత్యుత్తమ మార్కులతో విజయవంతులవుతారని తెలిపారు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రణాళిక బద్ధమైన అభ్యసన పద్ధతులతో ముందుకెళుతుంది వాటిని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఉత్తీర్ణశాతంతో పాటు మెరుగైన విద్యను అందుకోవడానికి పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ సార్ గారు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో క్రమశిక్షణతో మంచి అలవాట్లతో ఏకాగ్రతతో చదవాలని సూచించారు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ శ్రావణ్ కుమార్-హెచ్‌డబ్ల్యూ పెద్దపల్లి గారు, వెంకటస్వామి-హెచ్‌డబ్ల్యూ మంథని గారు, మరియు పెద్దపల్లి జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ షెడ్యూల్ కులాల వసతిగృహాల సంక్షేమ అధికారులందరూ నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.



## కట్టుదిట్టమైన భద్రతల మధ్య స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి




పెద్దపల్లి .ఫిబ్రవరి,, 9( లోకల్ గైడ్) మున్సిపల్ ఎన్నికల నిర్వహణతో పాటు అనంతర కార్యక్రమాలకు సంబంధించిన అవసర చర్యలు చేపట్టుతున్నామని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు.సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను డీసీపీ,గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ అక్కడి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత పక్డబందీగా ఏర్పాటు చేయాలని సూచనలు అందించారు.బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్‌లతో పాటు,పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో వాటి భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు,ఆర్మ్డ్ గార్డులు,సైన్ ఫ్లెక్సీలు, కౌంటింగ్ సమయంలో ఎవరికీ అనుమతి ఇవ్వాలి, తీసుకోవలసిన జాగ్రత్తలు,పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.ఏర్పాట్ల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, ఏమైనా అనుమానాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సిబ్బందికి సూచించారు

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



శంషాబాద్ ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్); శంషాబాద్ మండలం పాల్మకూల్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని మహిళా సంఘాలు మరియు స్థానిక అవసరాల కోసం కేటాయించిన నిధులతో నిర్మించనున్న భవనాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ఎన్.ఆర్ఇజిఎస్ కింద మంజూరైన నిధులతో గ్రామ 3 (వివో) భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు.15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కేటాయించిన 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న పల్లె దావకాన భవనానికి కూడా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.మహిళా సంఘాల బలోపేతానికి వివో భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్,డిప్యూటీ సర్పంచ్ గూడెపు కుమార్ మరియు వార్డు సభ్యులు ఎంపీడీఓ మున్ని , జిల్లా వైద్యాధికారి లలితా దేవి , వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు ,పాలమాకుల గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్యా చాలా కీలక .



జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 9. (లోకల్ గైడ్)పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య చాలా కీలకమని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.సోమవారం మర్రిగూడ మండలం, సరంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి స్కూలును సందర్శించి పిల్లలతో మాట్లాడి చదువు పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకొని, అక్షరాలుసంఖ్యలు చెప్పిస్తూ ప్రోత్సహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, పోషణాహార వివరాలు, హాజరు పరిస్థితి తదితర అంశాలపై అక్కడ ఉన్న అంగన్వాడి ఆయాలతో వివరాలు తెలుసుకున్నారు. పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని , వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఏం తిన్నారు? ఏం పెట్టారు? అని అడిగారు. దానికి పిల్లలు సమాధానం చెప్తూ పప్పు పెట్టారు అని చెప్పారు. ఏ ఫర్ ఆపిల్, బి ఫర్ బాల్, సి ఫర్ క్యాట్ ,డి ఫర్ డాగ్అని . 1 నుండి 20 వరకు అంకెలు అడిగారు.తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య , సిపిడిఓ సక్కుబాయి ,మునుగోడు సిడిపీవో కలెక్టర్ వెంట ఉన్నారు.

## హస్తం గుర్తుకు ఓటేద్దాం భారీ మెజారిటీతో గెలిపిద్దాం



వికారాబాద్/ లోకల్ గైడ్: వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో.సాధ్యం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణం లోని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎ. నాగేష్ మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అత్వల్లి నగేష్ మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి బారీగా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కోసం సిఎం రేవంత్రెడ్డి ఎన్ని నిధులైన ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు, సంక్షేమాలు చేసిందని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి అత్వెల్లి నాగేష్ గెలిపించండి... 12వ వార్డులో సమస్యలు అన్ని పరిష్కారం చేద్దామన్నారు.కాబట్టి మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాని వార్డు ప్రజలను కోరారు.కాగా అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సి పల్ అభివృద్ధి జరుగుతుందన్నారు.అభివృద్ధి జరగాలంటే కొత్తగడి కొంపల్లి ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మయమైన పెద్దపల్లి... (కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణం మరింత అభివృద్ధి...

(ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం...

(పెద్దపల్లి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

(త్వరలో పెద్దపల్లిలో ఐటీ పార్కు, ఆటోనగర్ ఏర్పాటు...




పెద్దపల్లి,, ఫిబ్రవరి ,9..( లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణా రావు అధ్యక్షతన సోమవారం రోజున నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల యుద్ధభేరి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు..

### ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతోపాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు తీసుకెళు_న్నామని తెలిపారు. గూడులేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆశ్రయం కల్పించినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు త్వరలోనే ఇంటి స్థలాలను కేటాయించి గేటెడ్ కమ్యూనిటీ కాలనీ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో త్వరలోనే ఐటీ పార్కు ఏర్పాటు చేయబోతున్నట్లు, ఆటో కార్మికుల కోసం ఆటో నగర్ నిర్మాణానికి స్థల సేకరణ కూడా చెస్తున్నామని ప్రకటించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయరమణ రావు నేతృత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ మంజూరులో పెద్దపల్లి అగ్ర స్థానంలో నిలిచిందని, అందుకు స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు గారి కృషి ఫలితమేనన్నారు. రూ. కోటితో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ కోచింగ్ సెంటర్ భవన నిర్మాణం, అత్యాధునిక సౌకర్యాలతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన రైతులందరికి రూ. 2లక్షల రుణ మాఫీ అందించామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి పెద్దపల్లి పట్టణ ప్రజలు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### పెద్దపల్లి శాసనసభ్యులు . విజయరమణ రావు మాట్లాడుతూ...

పెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ.92 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మరో రూ.22 కోట్లు మంజూరు చెయించామని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరిగెత్తిస్తున్నట్లు వివరించారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 మంది కాంగ్రెస్ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించే బాధ్యత ప్రజలదేనని, పట్టణాభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్దపల్లి నియోజకవర్గానికి నిధుల ప్రవాహాన్ని తెప్పిస్తానని చెప్పారు. పెద్దపల్లి మున్సిపల్లోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

### ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు మాట్లాడుతూ...

కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వెంటనే పారదర్శకంగా జవాబుదారితనంతో ప్రజలకు సేవ చేస్తామని పట్టణాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9.( లోకల్ గైడ్)మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ అన్నారు. సోమవారం ఆయన చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన చండూరు మున్సిపల్ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను తనిఖీ చేశారు.స్టాచ్యుటరీ,నాన్ స్టాచ్యుటరి మెటీరియల్‌ను విభాగాల వారీగా లేబులింగ్ చేసి అమర్చాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లు, చెక్‌లిస్ట్‌లను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.మెటీరియల్ రిసీవింగ్, ఇష్యూ ప్రక్రియలు పూర్తిగా మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలని, సిబ్బంది రాగానే ముందుగా హాజరు తీసుకొని చెక్ లిస్ట్ లో ఉన్న ఎన్నికల సామాగ్రి లో ప్రతి వస్తువును అందేలా చూడాలని అన్నారు.రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే పోలింగ్ సిబ్బంది, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బందికి సమయానికి భోజనాలు, తాగునీరు, సదుపాయాలు కల్పించాలని సిబ్బంది వాహన పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. విశ్రాంతి కోసం వేచి ఉండే ప్రదేశం, శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్స్, లైటింగ్ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.భద్రతా పరంగా సెంటర్‌లో సీసీటీవీ పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెటీరియల్ భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెటీరియల్ పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరగాలంటే ప్రతి స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ ,మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంపీడీవో బండారి యాదగిరి ,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## గీతం స్కాలర్ జి. రాంబాబు కు పీ హెచ్ డీ ప్రధానం

కారేపల్లి మండలవాసుల హర్షం వ్యక్తం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 9 : ఫార్మసూటికల్ పరిశోధనను వియవంతంగా పూర్తిచేసిన హైదరాబాద్ లోనీ గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి గుగులోత్ రాంబాబు కు డాక్టరేట్ వరించింది. “ సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటేరోసైకిల్ కలిగిన ఫార్మ క్లోఫోర్ల రూపాకల్పన, సంశ్లేషణ పై అయన అధ్యనం చేసి, సిద్ధాంత వ్యాసన్ని సమర్పించినందుకు గాను ఈ అధ్యనానికి మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్, ప్రొపెసర్ జి. శివకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్నీ వెల్లడించడం జరిగింది. ఈ విషయం తెలిసిన జి. రాంబాబు స్వస్థలం మైన కారేపల్లి మండలం భగ్యనగర్ తండా గ్రామంలో రాంబాబు పై అభినందనలు, ప్రశంశాలా వర్షం కురిపిస్తూ తండా ప్రజలు ముఖ్యం గా భగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హిరలాల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపినాడు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు గాంధీ, రాంచందర్ , రాంబాబు , పంచాయతీ కార్యదర్శి అనీల్ కుమార్ తదితరులు పాల్గోని హర్షన్నీ వ్యక్తం చేసినారు.

## పుర పోరులో ముమ్మర ప్రచార జోరు కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ )

పాలంపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 9 : వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రాతినిధ్యం వహిస్తున్న వైరా మునిస్పల్ ఎలక్షన్స్ లో ప్రచార జోరు ముమ్మరంగా కొనసాగుతుంది. ప్రచారం సోమవారం సాయంత్రం తో ముగియనుండడంతో వార్డ్ అభ్యర్థులల్లో ప్రచార భయం ఆగమేఘలై విస్తృతంగా ముందుకు సాగుతుంది. అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రచారం కొరకు తన నియోజకవర్గ ప్రజలైన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు పిలుపునిస్తూ ప్రచారాన్ని అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు నడవసాగినాడు . ఈ ప్రచార జోరులో కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ( టోనీ ), పొలంపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ ఎమ్మెల్యే కోరికమేరకు కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేసుటాకుగాను, వైరా మునిస్పల్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వార్డ్ వీధుల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ అభ్యర్థులకు కేటాయించిన పార్టీ గుర్తును, క్రమసంఖ్యను ఓటర్ మహాశైలకు తెలియపరస్తూ విస్తృతంగా ప్రచారాన్ని, ఎమ్మెల్యే వెన్నట్టు ఉంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డీ సీ సీ) అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల పరిధిలోని విద్యాసంస్థలన్నిటికీ ఈనెల 10 11వ తేదీలలో సెలవులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 9. (లోకల్ గైడ్)మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయా మున్సిపాలిటీల పరిధిలోని విద్యాసంస్థలన్నింటికీ ఈనెల 10, 11 తేదీలలో 2 రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ తెలిపారు.జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ హలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని విద్యాసంస్థలకు ఇది వర్తిస్తుందని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలకు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన ఫిబ్రవరి 10, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి నన్ను గెలిపిస్తే మీకు సేవ చేస్తా

31వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించిన. మల్లికార్జున్ గౌడ్

– ఈనెల 11న హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించడి

31 వాడు కాంగ్రెస్ అభ్యర్థి డి. మల్లికార్జున్ గౌడ్





వికారాబాద్, (లోకల్ గైడ్, తెలంగాణ )వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని 31 వార్డు పాల్గొన్న డి మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలసి వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ..... నన్ను గెలిపిస్తే ఈ వాడును అభివృద్ధి చేస్తాను.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో పేదలకు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రైతు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వాంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లును ఇచ్చి అండగా నిలబడుతుంది అని అన్నారు.రానున్న మూడు సంవత్సరాలలో ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది అని అన్నారు..అభివృద్ధికి ఓటు వేయండి. అభ్యర్థి డి. మల్లికార్జున్ గౌడ్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకప్ జిల్లాస్థాయి అర్చరి పోటీల ప్రారంభించిన సర్పంచ్ ఐరేని నరసయ్య, జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:దోమకొండ . దోమకొండ గడికోటలోని మైదానంలో సోమవారం సీఎం కప్ జిల్లా స్థాయి అర్చరి పోటీలను దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య, జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్ ప్రారంభించారు. రాష్ట్ర ఆర్చరీ సంఘం అధ్యక్షుడు కామినేని అనిల్ కుమార్ సహకారంతో ఈ పోటీలను దోమకొండ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇండియన్ రౌండ్ బాలికల విభాగం 30 మీటర్ల జి.సహస్ర, బాలుర విభాగంలో ఎస్.కె.రెహన్ ఎంపికయ్యారు. ఇండియన్ రౌండ్ 40 మీటర్లలో బాలికలు ఎన్.భావన, బాలుర విభాగంలో పిఆర్.రామచరణ్ ఎంపికయ్యారు. రికర్వ్ రౌండ్‌లో బాలికల విభాగంలో బి.వర్షిణి, పి.నక్షత్ర, బాలుర విభాగంలో నవీన్, ఎస్. స్నేహిత్ ఎంపికయ్యారు. కాంపౌండ్ రౌండ్ 50 మీటర్ల లో శ్రీ వైష్ణవి ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ క్రీడాకారులను అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఈ క్రీడాకారులు ఖమ్మంలో నిర్వహించే సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడి నరసింహారెడ్డి, గడికోట ట్రస్టు మేనేజర్ బాబ్జి, విలువిద్య శిక్షకులు ప్రతాప్ దాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు మర్రి శేఖర్, సిద్ధ రాములు, రాజేందర్, రమేష్ గౌడ్, జాతీయ క్రీడాకారిణి సింధుజ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడిగా జ్ఞానేశ్వర్



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం గాంధారి మండల కేంద్రంలో టి పి టి ఎఫ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో గాంధారి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడిగా జ్ఞానేశ్వర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతల లింగం, అంజయ్య,నరేందర్ సాయిలు, భరత్ తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టి పి టి ఎఫ్ భావజాలాలు మరియు పనితీరు నచ్చి నేను టి పి టి ఎఫ్ లో చేరడం జరిగింది కావున ఫెడరేషన్ కి కట్టుబడి ఉంటూ సంఘ సేవ చేస్తానని వారు పేర్కొనడం జరిగింది

## ఎలక్షన్ అధికారుల సమావేశం

లోకల్ గైడ్ తెలంగాణట కామారెడ్డి ప్రతినిధి:మునిసిపల్ ఎలక్షన్స్ కలెక్టర్ కామారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఎలక్షన్స్ లో భాగంగా ప్రిసైడింగ్ ఆఫీసర్ / అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ మరియు అధర్ పోలింగ్ ఆఫీసర్ డ్యూటీలు ఎవరికైతే కేటాయించబడ్డాయో వారందరూ రేపు 10.02.206 రోజున ఉదయం 8 గంటలకు సంబంధిత డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎలక్షన్ సంబంధించినటువంటి మెటీరియల్ ని తీసుకోగలరు - నోడల్ ఆఫీసర్ ట్రైనింగ్ మేనేజ్మెంట్ జిల్లా విద్యాశాఖ అధికారి కామారెడ్డి

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు కేవైసీ' అనే ఇతివృత్తంతో

ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు2026 నిర్వహించాలని ప్రతిపాదించడమైనది



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధిఈ వారోత్సవాల సందర్భంగా రీకేవైసీ, సీకేవైసీ అప్‌డేషన్, నిద్రాణమైన ఖాతాల పునరుద్ధరణ, ఖాతా నిర్వహణతో పాటు కేవైసీ సంబంధిత మోసాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించబడుతుందని తెలియజేయడమైనది. సూచనల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'ఒక బ్యాంకు శాఖ ఒక గ్రామసభ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించడమైనది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలోని ప్రజలందరూ సీకేవైసీ, రీకేవైసీని సకాలంలో అప్‌డేట్ చేసుకోవాలని, నిద్రాణమైన ఖాతాలను పునరుద్ధరించుకోవాలని, అలాగే కేవైసీ సంబంధిత సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం కామారెడ్డి జె. చంద్రశేఖర్, కామారెడ్డి బ్రాంచ్ నుండి వి. వినోద్, ఎన్డీసీసీబీ బ్యాంక్ నుండి రాకేష్ కుమార్, యూనియన్ బ్యాంక్ నుండి సుజీత్, ఐఓబి బ్యాంక్ నుండి సాగర్తో పాటు ఇతర బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తికి నిదర్శనం

పెరిక విద్యార్థి వసతి గృహం ప్రధాన కార్యదర్శి అచ్చా రఘు కుమార్

కోకపేట పెరిక భవనం నిర్మాణానికి అచ్చా రఘు కుమార్ విశిష్ట సహాయం ఐదు లక్షల విరాళం ప్రకటన.



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్): పెరిక కుల సమాజ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నిర్మితమవుతున్న కోకాపేట పెరిక భవనం నిర్మాణానికి అచ్చా రఘు కుమార్ హృదయపూర్వకంగా ముందుకు వచ్చి విశేషమైన సహకారం అందిస్తున్నారు. భవనం నిర్మాణం కోసం ఆయన ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ప్రకటన కులం పట్ల ఉన్న బాధ్యతాభావానికి నిదర్శనం అన్నారు. అందులో గతంలో రెండు లక్షల రూపాయల అందజేయగా మరో లక్ష రూపాయలు అందజేసి తమ ఉదార సేవాస్ఫూర్తిని మరింత బలంగా చాటిచెప్పారు. లక్ష రూపాయల చెక్కును భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్ కు అందజేశారు. అచ్చా రఘు కుమార్ కి రాష్ట్ర సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు మద్దాలింగయ్య, రాష్ట్ర ముఖ్య సలహాదారు శ్రీ రామ్ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, పెరిక విద్యార్థి వసతి గృహ అధ్యక్షుడు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ రాష్ట్ర సంఘం అధ్యక్షులు పాయిలి జంగయ్య, శ్రీరామ్ దయానంద్, దాసరి మల్లేశం, విద్యార్థి వసతి గృహం ప్రధాన కార్యదర్శి అచ్చా రఘుకుమార్, రాష్ట్ర సంఘ అధికార ప్రతినిధి దొంగరి శంకర్, వసతి గృహం కార్యనిర్వాహక కార్యదర్శి అంకతి విజయ్ కుమార్,వసతి గృహం కోశాధికారి రవికుమార్, ఎల్బీనగర్ కోశాధికారి బల్తీ రజినీకాంత్ పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు. కుల సమాజ అభ్యున్నతికి అంకితమైన ఇటువంటి సేవా హృదయాలు మన పెరిక ఐక్యతకు అసలైన బలస్తంభాలు అని వారు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు విద్య, సామాజిక చైతన్యం, సమావేశాలకు కేంద్రంగా నిలిచే కోకాపేట పెరిక భవనం నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. అచ్చా రఘు కుమార్ ఈ సేవా స్ఫూర్తి మరెందరికో మార్గదర్శకంగా నిలిచి, సమాజ సేవలో మరింత మంది ముందుకు రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని గటిక విజయకుమార్, మద్దా లింగయ్య తెలియజేశారు.

## శంకుస్థాపన చేసిన దండు ప్రవీణ్ అభయ ఆంజనేయస్వామి గుడి ప్రహరికీ ముహూర్తం ఖరారు






ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 9 : సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ తులిస్య తండా గ్రామంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కొరకు అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ శంకుస్థాపన చెయ్యడం జరిగింది . దండు ప్రవీణ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు నావంతు గా పంచాయతీ తరపునుండి మీకు ఎల్లవేళ్ళాల సహాయక సహకారాలు అందిస్తను అనీ హామీ ఇచ్చినాడు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ కర్త ఎస్ ఎన్. నాయక్, గ్రామ పెద్దలు గుగులోత్ లచ్చిరాం, భూక్యా రాములు, భూక్యా చిన్న, భూక్యా కాసన్న , పాలిత్య లక్ష్మణ్, వంకుడోత్ వినయ్ , కోట, లక్క, బన్నీ, వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజు జోరుగా ప్రచారం...



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధిఈరోజు సోమవారం చివరి రోజున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సూరోజ్ వనిత రామ్మోహన్ గారు ఇంటింటికి తిరుగుతూ తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో...మాచరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కమలం పువ్వుకు ఓటేద్దాం భారీ మెజారిటీతో గెలిపిద్దాం

21 వార్డు బిజెపి అభ్యర్థి డాక్టర్ సి.కవిత




లోకల్, గైడ్ వికారాబాద్ జిల్లా:వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీరిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని అండగా ఉండే వారిని గెలిపించాలి వికారాబాద్ మున్సిపల్ 21వ వార్డు బిజెపి అభ్యర్థి మాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నొచ్చుకోలేదు విమర్శించారు. కానీ ఎన్నికలు రావడంతో మంత్రు లు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తా మని జూటా మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో వికారాబాద్ పట్టణంలో చెందిని తులం బంగారం ఎక్కడ పాయెయ్ ప్రతి ఇంటికి నెలకు 2500 ఇస్తామని, పెళ్లి గాని పిల్లలకు స్కూటీ లో ఇస్తాం అని గొప్పలు చెప్పుకున్నారు. వికారాబాద్ పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చెబుతుంది. బిజెపికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే వికారాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందని 21 అభ్యర్థి అయిన డాక్టర్ కవిత గెలిపిస్తే వార్డు సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాసారం మల్లన్న ఆలయ నిర్మాణానికి రూ.25 వేల ఆర్థిక సహాయం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు మండలం క్యాసారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మల్లన్న ఆలయానికి సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు రూ. 25,000/-ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని క్యాసారం గ్రామ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ నాయకులు మహేష్ యాదవ్, అమీర్‌లకు అందించారు. ఈ సందర్భంగా పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాలు ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక విలువల పరిరక్షణకు కేంద్రబిందువులుగా ఉంటాయని అన్నారు. మల్లన్న ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన పర్స శ్యామ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నల్గొండ కార్పొరేషన్ ఎన్నికల చివరి రోజు కాంగ్రెస్ జోరు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్)నల్గొండ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం చివరి రోజున మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ట్రేడ్ యూనియన్ ఐఎన్‌టీయూసీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు గోలి శావణి రెడ్డి పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరించి, అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## మన ఓటే మన ఆయుధం, రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

-బీసీ అభ్యర్థుల గెలుపుకు బేరి రామచంద్ర యాదవ్ పిలుపు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓటర్లను కోరారు. మన ఓట్లు మనకే అనే బీసీ సూత్రం ప్రకారం పరస్పర సమన్వయంతో రిజర్వ్ స్థానాలలో ఆయా వర్గాల అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ, బీసీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట అన్ని వర్గాల ఓట్లు సమీకరించి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలో సంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలలో పర్యటిస్తూ బీసీ ముఖ్య నాయకులను కలసి ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ ఎన్నికలలో బీసీలు అధిక సంఖ్యలో గెలుపొందినట్లే మున్సిపల్ ఎన్నికలలో కూడా విజయం సాధించాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో బేరి రామచంద్ర యాదవ్‌తో పాటు సాయన్న ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి మారుతి ముదిరాజ్, ఆర్గనైజర్ సెక్రటరీ హరికృష్ణ చారి, రాష్ట్ర బీసీ నాయకులు అశోక్ గౌడ్, రమేష్, కిషోర్, కృష్ణ నేత, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

-వచ్చిన పిర్యాదులు వెంటనే పరిష్కరించాలి..డిప్యూటీ కమిషనర్ డి.శశి రేఖ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి మియాపూర్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీమతి డి.శశి రేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సెక్షన్ ఏఎంసీ బిక్షపతి, ఏసీపీ రాణి, డీఈ (ఎస్ డబ్ల్యుఎం) వశిధర్, ఏఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఎస్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ సెక్షన్ శ్రీదేవి, ఎంటమాలజీ సెక్షన్ ఆర్. చిన్న, వెటర్నరీ సెక్షన్ టి.సంజయ్ రెడ్డి, యూబీడీ సెక్షన్ సతీష్ బాబు, యూసీడీ సెక్షన్ వీణ, ఎలక్ట్రికల్ సెక్షన్ శివ శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ కమిషనర్ డి.శశి రేఖ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పిర్యాదులు ఈ విధంగా నమోదయ్యాయి: టౌన్ ప్లానింగ్-16, ఇంజినీరింగ్- 05, యూబీడీ-01, రెవెన్యూ-02 మొత్తం పిర్యాదులు -24

## డార్మెంట్ జనధన్ ఖాతాలు, పెండింగ్ బీమా క్లెయిమ్‌లపై పార్లమెంట్ లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హనుమకొండ/న్యూఢిల్లీ ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్):ప్రధాన మంత్రి జనధన్ యోజన ( పి ఎం జె డి వై) కింద ప్రారంభించిన ఖాతాల్లో పెద్ద సంఖ్యలో నిష్క్రియ (డార్మెంట్) ఖాతాలు కొనసాగుతుండటంపై, అలాగే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై), ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ( పి ఎం ఎస్ బి వై) కింద క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండటంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై లోక్‌సభలో ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం తదితర జిల్లాల పరిధిలో జనధన్ ఖాతాలు 2023 మార్చిలో 10.80 లక్షల నుంచి 2025 మార్చికి 12.50 లక్షలకు పెరిగాయి. అయితే వీటిలో గణనీయమైన సంఖ్య ఇంకా వినియోగంలోకి రాకపోవడం గమనార్హం. 2026 జనవరి 21 నాటికి వరంగల్ జిల్లాలోనే సుమారు 2.99 లక్షల జనధన్ ఖాతాలు డార్మెంట్‌గా ఉన్నట్లు కేంద్రం అంగీకరించింది. వీటిలో అత్యధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద 1.46 లక్షల ఖాతాలు ఉండగా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తదితర బ్యాంకులు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే బ్యాంకుల వారీగా డార్మెంట్ ఖాతాల వివరాలు కేంద్ర స్థాయిలో నిర్వహించడం లేదని ప్రభుత్వం చెప్పడంతో, పథకాల వాస్తవ ప్రయోజనం ప్రజలకు అందుతోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై బీమా పథకాల కింద క్లెయిమ్‌లు ఉన్నప్పటికీ, వాటి పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. 2026 జనవరి 14 నాటికి పి ఎం జె జె బి వై కింద 35 క్లెయిమ్‌లు, పి ఎం ఎస్ బి వై కింద 74 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. గ్రామీణ, అర్ధనగర ప్రాంతాల ప్రజలు ఖాతాల యాక్టివేషన్, కేవైసీ ( కె వై సి) నవీకరణ, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, బీమా అవగాహన, క్లెయిమ్ పరిష్కారంలో ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డా. కావ్య పేర్కొన్నారు. గత ఏడాది జూలై నుంచి అక్టోబర్ వరకు నిర్వహించిన గ్రామ పంచాయతీ సాచురేషన్ క్యాంపెయిన్‌లో నియోజకవర్గ పరిధిలో 1,054 శిబిరాలు నిర్వహించిన విషయాన్ని ఎంపీ స్వాగతించినప్పటికీ, ఇవి సరిపోవని, నిరంతర చర్యలు అవసరమని స్పష్టం చేశారు. డార్మెంట్ ఖాతాలు, పెండింగ్ క్లెయిమ్‌ల సమస్యలు కొనసాగితే ఆర్థిక సమావేశం లక్ష్యం నెరవేరదని పేర్కొన్న డా. కావ్య , బలమైన పర్యవేక్షణ వ్యవస్థ, ఇంటింటా సేవలు, ఆర్బీఐ ఒంబుడ్స్‌మన్ ద్వారా వేగవంతమైన ఫిర్యాదు పరిష్కారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులెవ్వరూ ప్రయోజనాలకు దూరం కాకుండా తాను నిరంతరం పోరాడుతానని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

## వెస్ట్‌బ్యాంక్ విలీనం కోసమే ఇజ్రాయిల్ కొత్త చట్టాలు



టెల్ అవీవ్ : వెస్ట్‌బ్యాంక్ విలీనం కోసమే ఇజ్రాయిల్ కొత్త చట్టాలను ఆమోదించిందని ఎన్‌జిఒ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ భద్రతా మండలి ఆమోదించిన ఇటీవలి నూతన చట్టాలు ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ విలీనానికి మార్గం సుగమం చేస్తాయని స్వచ్ఛంద సంస్థ పీస్ నౌ(పిఎన్) హెచ్చరించింది. ఈ చర్యలు పాలస్తీనియన్ అథారిటీ పరిపాలనలో ఉన్న ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని 40శాతం ప్రాంతాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయని పిఎన్ పేర్కొంది. చట్టంలోని అత్యంత వివాస్పద నిర్ణయాల్లో అరబ్ పౌరులకు భూమి కొనుగోళ్లను పరిమితం చేసిన 1953 జోర్డాన్ చట్టాన్ని రద్దు చేయడం ఒకటని హెచ్చరించింది. ఈ సవరణ ఇజ్రాయిల్ స్థిరనివాసులు కంపెనీలను స్థాపించాల్సిన అవసరం లేకుండా పాలస్తీనియన్ల నుండి నేరుగా భూమిని పొందేందుకు వీలు కల్పిస్తుందని, ఇది మోసపూరిత రియల్‌ఎస్టేట్ కార్యకలాపాలకు ద్వారాలు తెరుస్తుందని పిఎన్ వాదించింది. వెస్ట్‌బ్యాంక్‌లోని భూమి రిజిస్ట్రీని వర్గీకరించడం మరో వివాదాస్పద అంశంగా పేర్కొంది. ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టిన పాలస్తీనియన్లను రక్షించడం, మోసాన్ని నిరోధించం మరియు ఇజ్రాయిలీయులకు భూమిని విక్రయించిన వారి భద్రతకు హామీ ఇవ్వడం లక్ష్యంగా ఈ డేటాను గోప్యంగా ఉంచినట్లు పీస్‌నౌగుర్తు చేసింది. ఈ చట్ట సవరణ ఇజ్రాయిల్ స్థిరనివాసులు ఆస్తులను గుర్తించడం మరియు ఒత్తిడి లేదా ఫోర్జరీ ద్వారా వాటిని స్వాధీనం చేసుకోవడం సులభతరం చేస్తుందని వాదించింది. కొత్త చట్టంతో నీరు, పర్యావరణం మరియు పురావస్తు ప్రదేశాలకు సంబంధించిన విషయాల్లో ఇజ్రాయిల్ జోక్యం చేసుకోగలదని సంస్థ హైలెట్ చేసింది. ఇది పాలస్తీనా ప్రజలను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందని, 1990లో సంతకం చేసిన ఓస్లో ఒప్పందాలను ఉల్లంఘిస్తుందని పునరుద్ఘాటించింది.ం

## సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీతో మోడీ భేటీ



న్యూఢిల్లీ : సోమవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీ సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీతో సమావేశమయ్యారు. పర్యటనలో భాగంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌ని సందర్శించి మహాత్మా గాంధీకి హెర్మినీ నివాళులర్పించారు. ఆదివారమే ఈ పర్యటన కోసం హెర్మినీ ఢిల్లీకి చేరుకున్నారు. ఈయన రాజధానికి చేరుకోకముందు ఆయన చెన్నై, ముంబయిలలో పర్యటించారు. ఫిబ్రవరి 10 వరకు ఆయన భారత్ పర్యటన కొనసాగనుంది. కాగా, సీషెల్స్ భారతదేశానికి కీలకమైన సముద్ర పొరుగుదేశం. అలాగే భారతదేశం యొక్క విజన్ మహాసాగర్, గ్లోబల్ సౌత్ దేశాలలో నిబద్ధతగల ముఖ్యమైన భాగస్వామి సీషెల్స్‌నేనని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ పర్యటన సందర్భంగా సీషెల్స్ దేశాధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ, ప్రధాని మోడీ ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించుకోనున్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరు నేతలు అభిప్రాయాలను ఈ భేటీలో పంచుకోనున్నారు.ం

## లోక్‌సభ స్పీకర్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ..!



న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు ప్రతిపక్షాలు యత్నిస్తున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఇండియా బ్లాక్ ఈ అంశంపై చర్చించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రవేశపెట్టిన ధన్యవాద తీర్మానంపై చర్చ సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని స్పీకర్ మాట్లాడేందుకు అనుమతించకపోవడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బడ్జెట్ సెషన్ మొదటి వారంలో స్పీకర్ ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వారిలో ఏడుగురు కాంగ్రెస్ ఎంపిలు ఉన్నారు. ఇండియా-భారత్ వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. కానీ స్పీకర్ సభను వాయిదా వేస్తూ చర్చను దాటవేస్తున్నారు.ం

## అంబటికి 22 వరకూ రిమాండ్ పొడగింపు



గుంటూరు: మాజీ మంత్రి అంబటి రాంబాబుకు కోర్టు ఈ నెల 22 వరకూ రిమాండ్ పొడిగించింది. గతేడాది నవంబర్ 12న పెట్టిన కేసులో ఆయనను కోర్టు ముందు హాజరు పరచగా రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా ర్యాలీ చేయగా దానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా దానిపై పీటీవారెంట్ జారీ చేసి కోర్టులో హాజరు పరిచారు. కాగా కూటమి ప్రభుత్వం మాజీ మంత్రిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది. ఈ నేపథ్యంలో గడిచిన ఎనిమిది రోజుల్లో అంబటిరాంబాబుపై 36 కేసులు నమోదు చేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు మట్నత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 44 కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో అంబటిపై పీటీ వారెంట్లు జారీ చేసి రాష్ట్రమంతా తిప్పాలని సర్కార్ కుట్ర చేస్తోంది. ఇందులో భాగంగానే గతంలో నమోదైన కేసులో ఆయనకు పీటీ వారెంట్ జారీ చేసింది. కోర్టు తీర్పు నేపథ్యంలో ఆయనను జైలుకు తరలించనున్నారు.

## రేవంత్.. సింగరేణి బంగారం బామ్మర్దికి రాసిచ్చావా

జయశంకర్ భూపాలపల్లి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణికి న్యాయం చేసేందే కేసీఆర్. సింగరేణి నల్ల బంగారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన అత్తగారి కొంగు బంగారంగా బావమరిదికి రాసిచ్చారు అంటూ ఆరోపణలు చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి కేటీఆర్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశానికి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, స్థానికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'బీఆర్ఎస్ కార్యకర్తలను, కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ఏమన్నా అంటే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయి?. జిల్లాలపై కమిటీ వేసిన రేవంత్ నిన్నటి సభలో భూపాలపల్లి జిల్లాను తీసేయం అని చెప్తున్నాడు. అసలు జిల్లాలు ఇచ్చింది కేసీఆర్. అలాంటి జిల్లాలను తీసేయడానికి నువ్వెవరు రేవంత్?. సింగరేణికి న్యాయం చేసింది కేసీఆర్. కానీ, సింగరేణి నల్ల బంగారాన్ని రేవంత్ తన బావ మరిదికి రాసిచ్చారు. నల్ల బంగారం కుంభకోణాన్ని బయటపెట్టగానే ఫోన్ ట్యాపింగ్ అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన ఆధారాలు అన్నింటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు అగ్గి పెట్టి సాక్షా లు లేకుండా తగలపెట్టారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# చిన్న ఆరోగ్య సమస్యలకు ఓటీసీ ఔషధాలు

### నేరుగా ఫార్మసీల నుంచే జనం కొనుగోలు

### అత్యధికంగా న్యూట్రాస్యూటికల్స్ వినియోగం



చిన్న అనారోగ్య సమస్య వచ్చినా వైద్యుల దగ్గరకు వెళ్లడం గతం. ఇప్పుడు ముందుగా గూగుల్‌లో సెర్చ్ చేయడం.. లేదంటే బంధువులు, సన్నిహితుల సలహా తీసుకుని సమీపంలోని ఫార్మసీకి వెళ్లి కావాల్సిన మందులు తెచ్చుకోవడం. ఈ నేపథ్యంలో కొన్ని కంపెనీలైతే ఒక అడుగు ముందుకేసి ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో ప్రకటనలు గుప్పిస్తున్నాయి. అందుకే భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఓవర్ ద కౌంటర్ (ఓటీసీ) ఔషధాల వినియోగం పెరుగుతోంది. వినియోగదార్లకు అవగాహన పెరగడం, అందుబాటు ధర.. వెరసి ఓటీసీ ఔషధాల వినియోగం క్రమంగా అధికం అవుతోంది. మన దేశంలో ఓటీసీ మందుల వ్యాపారం 2020--24 మధ్య సగటున ఏటా 10% పెరిగింది. 2026--30 మధ్య ఇది 13% వృద్ధి చెందుతుందని ఈవై పాథనాన్ నివేదిక చెబుతోంది. భారత్‌లో 2024లో రూ.47 వేల కోట్ల విలువైన ఓటీసీ మందులు అమ్ముడయ్యాయి. అయిదేళ్లలో ఈ విలువ రెండింతలు దాటుతుందని అంచనా. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో వీటి వ్యాపారం చాలా తక్కువ. కానీ వృద్ధి వేగం ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా ఏటా రూ.17.37 లక్షల కోట్ల బిజినెస్ జరుగుతోంది. అమెరికా, పశ్చిమ యూరప్, జపాన్ ప్రధాన మార్కెట్లు. ఈ దేశాల్లో ఏటా సగటున ఒక్కో వ్యక్తి ఓటీసీ మందులకు రూ.6,300--11,700 ఖర్చు చేస్తున్నారు. భారత్‌లో ఇది కేవలం రూ.270--360 మధ్య ఉంది.




### జాగ్రత్తగా వాడితేనే..

ఓవర్ ద కౌంటర్ (ఓటీసీ) మెడిసిన్ అంటే వి?ప్రిస్క్రిప్షన్ లేకుండా వినియోగదారులకు నేరుగా ఫార్మసీల్లో విక్రయించే ఔషధాలు. తలనొప్పి, జలుబు, అలెర్జీలు, నొప్పి వంటి చిన్న చిన్న సమస్యల చికిత్సలకు ఆసుపత్రులకు వెళ్లడానికి బదులుగా నేరుగా మందుల షాపు నుంచి జనం కొనుగోలు చేస్తారు. ఊళ్లలో అయితే స్థానిక మందుల షాపు యజమానితో నేరుగా పరిచయం ఉండటంతో సమస్య చెబితే మందులు ఇస్తారన్న నమ్మకమూ ఉంటుంది. నిర్దేశించిన సూచనలకు అనుగుణంగా వీటిని జాగ్రత్తగా వినియోగిస్తేనే ప్రభావవంతంగా ఉంటాయి. అతిగా వాడితే దీర్ఘకాలంలో తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. చిన్న సమస్యలు ఎక్కువకాలం ఇబ్బంది పెడితే వైద్యులను సంప్రదించాల్సిందే. దేశంలో ఓటీసీ ఔషధాలను సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీఓ) నియంత్రిస్తుంది.

### ప్రివెంటివ్ కేర్‌కు ప్రాధాన్యం

జబ్బులు రాకుండా జనం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జీవనశైలి మారడంతో మధుమేహం, అధిక బరువు, రక్తపోటు వంటి రోగాలు పెరుగుతున్నాయి. వీరితోపాటు కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలున్న వారు సపోర్ట్ థెరపీలో భాగంగా సప్లిమెంట్స్ వాడుతున్నారు. వీరికి ఎక్కువ కాలంపాటు సప్లిమెంట్స్ అవసరం. అందుకే న్యూట్రాస్యూటికల్స్‌కు డిమాండ్ బాగా పెరిగింది. ఎంతో కాలంగా ఔషధ రంగంలో ఉన్న కంపెనీల నాణ్యమైన ఓటీసీ ఉత్పత్తులను కొనేందుకే జనం మొగ్గు చూపుతున్నారు. -- ఆళ్ల లీలా రాణి, డైరెక్టర్, లీ హెల్త్ డొమెయిన్

### 2024లో ఆరోగ్యం కోసం..

స్కిన్‌కేర్, వెయిట్ మేనేజ్‌మెంట్, ఫిట్‌నెస్‌కు సంబంధించి 2.7 కోట్ల ఆన్‌లైన్ సెర్చ్‌లు నమోదయ్యాయి 25 లక్షల మంది ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్య స్థితిని పర్యవేక్షించేందుకు 40% మంది వేరబుల్స్ వాడుతున్నారు

# శత్రు శాటిలైట్లపై నిఘా

### వాటి కదలికలను కనిపెట్టే శక్తిసామర్థ్యాన్ని సముపార్జిస్తున్న భారత్

### ఐఎస్ఎస్ జాడ కనిపెట్టి సత్తా చాటిన హైదరాబాద్ అంకుర సంస్థ

భూతలం మీదకు దూసుకొచ్చే శత్రు క్షిపణులను మార్గమధ్యంలో, గాల్లో ధ్వంసంచేసే గగనతల రక్షణ వ్యవస్థలు భారత్‌కు ఉన్నాయి. అయితే మన సైనిక స్థావరాల జాడ కనిపెట్టేందుకు నింగిలో సంచరించే శత్రుదేశాల కృత్రిమ ఉపగ్రహాల జాడ పసిగట్టి అప్రమత్తం చేసే వ్యవస్థ గతంలో భారత్‌కు లేదు. తాజాగా ఆ శక్తిసామర్థ్యాల సముపార్జనలో భారత్ కీలక ముందడుగువేసింది. హైదరాబాద్ కేంద్రంగా ఆరంభమైన అంకుర సంస్థ ఒకటి కొత్త తరహా పరిశోధనలు చేస్తూ ఈ అప్రమత్త వ్యవస్థ అందిపుచ్చుకుంటోంది. అంతరిక్షంలో ఒకరకంగా అతిపెద్ద ఉపగ్రహంగా పేరొందిన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్) జాడను కనిపెట్టి 'అజిస్టా స్పేస్'తన సత్తా చాటింది. కక్ష్య మార్చుకుని భారత గగనతలంపై చక్కర్లు కొడుతూ కీలక సమాచారాన్ని సేకరించే అనుమానాస్పద శత్రు ఉపగ్రహాల జాడను కనిపెట్టేందుకు ఈ కొత్త స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్(ఎస్ఎస్ఏ) పరిజ్ఞానం ఎంతగానో సాయపడుతుందని అజిస్టా స్పేస్ పేర్కొంది. గుర్తు తెలియని ఉపగ్రహాల జాడను గుర్తించడంతోపాటు వాటి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యవేక్షణ పనులను పూర్తిచేసే పరిజ్ఞానాన్నే ఎస్ఎస్ఏగా పిలుస్తారు. తాజాగా భారత్ మీదుగా ఐఎస్ఎస్ పయనిస్తున్న సమయంలో దాని ఫొటోలను తమ ఏఎఫ్ఆర్ సెన్సార్ సాయంతో సేకరించామని అజిస్టా స్పేస్ ప్రకటించింది. భూమి ఫొటోలు తీయడానికి బదులు ఆకాశంలో నిర్దేశిత ప్రాంతం గుండా పయనించే, నిర్దేశిత ప్రాంతంపై నిఘా పెట్టే ఉపగ్రహాలను కనిపెట్టేందుకు నాన్--ఎర్త్ ఇమేజింగ్(ఎన్ఈఐ) పనుల కోసం ఈ అంకుర సంస్థ ఒక చిన్న ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది. దానిపై బిగించిన ఎలక్ట్రో--ఆప్టికల్ కెమెరా సాయంతో ఈ ఫొటోలను తీయగలిగింది.



### అత్యంత కచ్చితత్వంతో ఫొటోలు

ఈనెల మూడో తేదీన రెండు వేర్వేరు సందర్భాల్లో ఐఎస్ఎస్ జాడను అత్యంత కచ్చితత్వంతో గుర్తించామని సంస్థ పేర్కొంది. ఈ మేరకు అప్పుడు తీసిన ఫొటోలను విడుదలచేసింది. 300 కిలోమీటర్లు, 245 కిలోమీటర్ల దూరాల నుంచి దాని ఫొటోలను తీసింది. దాని గమనానికి సంబంధించి మొత్తం 15 ఛాయాచిత్రాలను సేకరించింది. ఎదురుగా దేదీప్యమానంగా వెలిగిపోతున్న సూర్యుని సూర్యకిరణాలు తీక్షంగా తగులుతున్నా, అత్యంత వేగంగా అంతరిక్ష కేంద్రం ప్రయాణిస్తున్నాసరే దాని పొజిషన్‌ను అత్యంత కచ్చితత్వంతో గుర్తిస్తూ ఫొటోలు తీయడం విశేషం. ఫొటోల సేకరణలో తమ ట్రాకింగ్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా పనిచేసిందని కంపెనీ వెల్లడించింది. 2.2 మీటర్ల రెజల్యూషన్‌తో ఫొటోలు తీయడం గమనార్హం. అంటే ఒక్కో పిక్సెల్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఫొటో తీసే సమయానికి అది కచ్చితంగా ఎంత దూరంలో ఉందనేది తెల్సిపోతుందని కంపెనీ పేర్కొంది. ఇంతటి కచ్చితత్వంతో ఫొటోలు తీసే సామర్థ్యాన్ని అందిపుచ్చుకోవడం కీలక ముందుడుగుగా నిపుణులు పేర్కొన్నారు. ఇది భవిష్యత్తులో ఇతర అనుమానాస్పద ఖగోళ వస్తువులు, గ్రహశకలాలు, శత్రు శాటిలైట్ల స్థితిగతులను అంచనా వేసే శక్తిసామర్థ్యాల మెరుగుకు ప్రేరణగా నిలుస్తుందని ఖగోళ నిపుణులు చెప్పారు. శాటిలైట్ ట్రాకింగ్ అల్గారిథమ్‌ను మరింతగా మెరుగుపర్చుకుంటే అంతర్జాతీయ స్థాయి సామర్థ్యాలను సముపార్జించడం త్వరలోనే సాకారమవుతుందని వాళ్లు ఆశాభావం వ్యక్తంచేశారు. భారత్‌లో తయారై, భారత్ నుంచి పర్యవేక్షణలో ఉన్న ఒక బుల్లి ఉపగ్రహం ఐఎస్ఎస్ ఫొటోను తీయడం ఇదే తొలిసారి అని అజిస్టా స్పేస్ ప్రకటించింది. ఇది భారతదేశ ప్రైవేట్ అంతరిక్ష రంగంలో మైలురాయిగా నిలిచిపోనుంది. భూకక్ష్యల్లో వేలాదిగా కృత్రిమ ఉపగ్రహాలు పోగుబడుతుండటం, పాడైన, కాలంచెల్లిన ఉపగ్రహాలు ఢీకొని అంతరిక్ష చెత్త ఎక్కువవడం, వీటి మధ్య శత్రుదేశాల ఉపగ్రహాలు భారత్‌పై నిఘా పెట్టడం వంటి భిన్న పరిస్థితుల్లో ఆకాశంపై పెద్ద నిఘా కన్ను వేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్(ఎస్ఎస్ఏ) పరిజ్ఞానంలో అగ్రగామిగా మారడం తక్షణావసరంగా మారింది. అజిస్టా స్పేస్ సంస్థ ఎలక్ట్రో--ఆప్టికల్ పేలోడ్‌లతోపాటు శాటిలైట్ వ్యవస్థలు, ఇమేజ్--ప్రాసెసింగ్ సాఫ్ట్‌వేర్‌లు, నిఘా, పర్యవేక్షణ ఉపగ్రహాలకు సంబంధించిన విడిభాగాలనూ తయారుచేస్తోంది. ఇవి పౌర, రక్షణ, వాతావరణ సంబంధ ఉపగ్రహాలకు అక్కరకొస్తాయి.

# ప్రగతి బాటలో కలిసి నడుద్దాం

### భారత్, మలేషియా నిర్ణయం

### కీలక రంగాల్లో పరస్పర సహకారం

### ద్వైపాక్షిక, వాణిజ్య బంధాలు బలోపేతం

### 11 ఒప్పందాలపై ఇరుదేశాల సంతకాలు

### ప్రధానులు మోదీ, ఇబ్రహీం విస్తృత చర్చలు

### ఉగ్రవాదంపై రాజీపడేదే లేదని అధినేతల ఉమ్మడి ప్రకటన

కౌలాలంపూర్: ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, మలేషియా తీర్మానించుకున్నాయి. వాణిజ్యంలో అత్యధిక ప్రాధాన్య రంగాలతోపాటు పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, తయారీ, సెమీకండక్టర్ల రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని, ప్రగతి బాటలో కలిసి నడవాలని నిర్ణయించాయి. ఇండో--పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం భారత్, మలేషియా కట్టుబడి ఉన్నట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన ఆదివారం మలేషియా పరిపాలనా రాజధాని అయిన పుత్రజయలో మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా భారత్, మలేషియా మధ్య 11 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. సెమీకండక్టర్ల రంగంలో ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంతోపాటు కీలక రంగాల్లో సహకారానికి సంబంధించిన ఒప్పందాలు ఇందులో ఉన్నాయి. భేటీ అనంతరం మోదీ, అన్వర్ ఇబ్రహీం ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఉగ్రవాదాన్ని వారిద్దరూ తీవ్రంగా ఖండించారు. మానవాళికి శత్రువుగా మారిన ఉగ్రవాద భూతాన్ని సమాధి చేయడానికి ప్రపంచదేశాలన్నీ చేతులు కలపాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై పోరాటంలో తన వైఖరిని కుండబద్దలు కొట్టినట్లు మోదీ బహిర్గతం చేశారు. ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు గానీ, రాజీపడడం గానీ ఉండబోదని స్పష్టంచేశారు. భారత్--మలేషియా మధ్య ప్రత్యేకమైన అనుబంధం ఉందని వివరించారు. ఇరుదేశాల ప్రజల మధ్య శతాబ్దాలుగా లోతైన, సౌహార్ద సంబంధాలు ఉన్నట్లు గుర్తుచేశారు. వ్యూహాత్మక విశ్వాసంతో ఇరుదేశాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్నట్లు చెప్పారు.

### 'అంతర్జాతీయ' సంస్థల్లో సంస్కరణలు తప్పనిసరి

మలేషియాలో భారత కాన్సులేట్ జనరల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ తెలియజేశారు. ఉగ్రవాదంపై పోరాటం, నిఘా సమాచారం పంచుకోవడం, మారిటైమ్ సెక్యూరిటీ విషయంలో మలేషియాతో సహకారాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. రక్షణ బంధాన్ని సైతం విస్తృతపర్చుకుంటామని వివరించారు. కృత్రిమ మేధ(ఏఐ), డిజిటల్ టెక్నాలజీతోపాటు సెమీకండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రతపై భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇండో--పసిఫిక్ ప్రాంతం ప్రపంచానికి గ్రోత్ ఇంజన్‌గా ఎదుగుతోందని వెల్లడించారు. మలేషియా లాంటి మిత్రదేశాల అండతో 'ఆసియాన్' దేశాలతో సంబంధాలను మెరుగుపర్చుకుంటామని చెప్పారు. ఇండియా--ఆసియాన్ వాణిజ్య ఒప్పందాన్ని సమీక్షిస్తామని తెలిపారు. ఇండో--పసిఫిక్‌లో ఆసియాన్‌తో కలిసి అభివృద్ధి, శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేశారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అన్వర్ ఇబ్రహీంతో అర్థవంతమైన చర్చ జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్?చత పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో భారత్, మలేషియా మధ్య స్నేహసంబంధాలు పెరుగుతుండడం ఇరుదేశాలకు మేలు చేస్తుందని వెల్లడించారు. సవాళ్లను అధిగమించాలంటే అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు చేపట్టడం తప్పనిసరి అని తేల్చిచెప్పారు. భారత్--మలేషియా సంబంధాల విషయంలో అన్వర్ ఇబ్రహీం చక్కటి చొరవ చూపుతున్నారని కొనియాడారు.



### చరిత్రాత్మక నిర్ణయం: ఇబ్రహీం

భారత్ అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని ఇబ్రహీం ప్రశంసించారు. భారత్‌తో భాగస్వామ్యం వల్ల తమకు ఎనలేని లబ్ధి చేకూరుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఇరుదేశాల వాణిజ్యాన్ని స్థానిక కరెన్సీల్లో నిర్వహించుకోవాలన్నది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. ఐరాస భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

### భారత సంతతి నేతలతో భేటీ

మలేషియాలో భారత సంతతి మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, సెనేటర్లను ప్రధాని మోదీ కలుసుకున్నారు. రెండు దేశాల నడుమ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి వారు చేస్తున్న కృషిని ప్రశంసించారు. భారత్‌తో వారి భావోద్వేగ అనుబంధం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. భారత సంతతి వ్యక్తులు ప్రజా జీవితంలో సాధిస్తున్న విజయాలు గర్వకారణమని ఉద్ఘాటించారు. మలేషియాలో అభివృద్ధిలో చురుగ్గా పాలుపంచుకుంటున్నారని, దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. భారత్, మలేషియా మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో అద్భుతమైన పాత్ర పోషిస్తున్నారని వివరించారు. భారత్‌ను అభివృద్ధి చేయడంలో మోదీ దార్శనికత, కార్యాచరణ స్ఫూర్తిదాయమని భారత సంతతి నేతలు పేర్కొన్నారు.

పారిశ్రామికవేత్తలతో: ప్రధాని నరేంద్ర మోదీ మలేషియాలో నలుగురు ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. భారత అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములయ్యేందుకు వారు చూపుతున్న ఆసక్తిని ప్రశంసించారు. ఇంధన రంగంలో పునరుత్పాదక, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ఎల్ఎన్‌జీ, పెట్రోకెమికల్స్‌లో భాగస్వామ్యంపై వారితో చర్చించారు. అలాగే భారత్, మలేషియాకు చెందిన పలు కంపెనీల సీఈఓలతోనూ మోదీ భేటీ అయ్యారు. అనంతరం రెండు రోజుల మలేషియా పర్యటన ముగించుకొని ఆదివారం స్వదేశం చేరుకున్నారు.

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం

-కీలక నాయకుల చేరికలపై విస్తృత చర్చ, పార్టీ బలోపేతంపై కార్యాచరణ సిద్ధం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో శ్రీరామ్‌నగర్ డివిజన్‌కు చెందిన నాయకులు విజయ్ రెడ్డి, వారి బృందం బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు నాయకత్వంలో, మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో రానున్న రోజులలో పార్టీలోకి చేరబోయే కీలక నాయకుల చేరికలపై విస్తృతంగా చర్చించారు. అలాగే రాబోయే రోజులలో నిర్వహించనున్న పార్టీ కార్యక్రమాలు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించారు. ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ సంస్థాగత నిర్మాణం బలోపేతం, కార్యకర్తల సమన్వయంపై నాయకులు దృష్టి సారించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ విజయదిశగా ముందుకెళ్తోందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## కుంపుకరాటేటైక్వాండో పోటీల్లో సత్తా చాటిన షాద్ నగర్ విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన మాస్టర్ అహ్మద్ ఖాన్



( లోకల్ గైడ్ షాద్ నగర్)సరూర్‌నగర్ స్టేడియం వేదికగా ఎన్ డి ఎఫ్ ఎం ఏ ఏ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పీవీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 5 వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే & కుంపుటైక్వాండో ఛాంపియన్షిప్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొని కరాటే, కుంపు, టైక్వాండో విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.శారీరక దృఢత్వం, మానసిక క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి.ఈ పోటీల్లో షాద్‌నగర్ న్యూ పవర్ అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ) శిక్షణలో తయారైన 19 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని, అందరూ ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ బంగారు పతకాలు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో న్యూ పవర్ అకాడమీ విద్యార్థులు సాధించిన విజయం షాద్‌నగర్‌కు గర్వకారణంగా నిలిచింది.శిష్యుల విజయం వెనుక గురువుల కఠిన శిక్షణ, క్రమశిక్షణతో కూడిన సాధన, నిరంతర ప్రోత్సాహమే ప్రధాన కారణమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో కేవలం శక్తినే కాదు, ఆత్మవిశ్వాసం, స్వీయ నియంత్రణ, జీవన విలువలను పెంపొందిస్తాయి.నా విద్యార్థులు సాధించిన ఈ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు.న్యూ పవర్ అకాడమీ విద్యార్థుల ఈ ఘన విజయంతో షాద్‌నగర్ పేరు అంతర్జాతీయ స్థాయిలో అందుకోవడంతో ప్రముకులు అభినందించి శాలువాతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు. కుంపు విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటిన వారు హర్షిత్, ప్రేమ్ కుమార్, నిత్విక్, చెర్రీ, లక్కీ, అజ్మ, జన్యన , ఈషిక, గణేష్, కమల్ దత్తు, జితేందర్, విగ్నేష్, గౌతమ్ వీరందరూ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు అందుకున్నారు.

## అత్యవసర వైద్య సేవల్లో మెడికవర్ హాస్పిటల్ ముందంజ

24ఐ7 ఎమర్జెన్సీ, ఐసీయూ, రేడియాలజీతో వేగవంతమైన చికిత్స




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే నిర్ధారణ, సమయానికి చికిత్స ఎంతో కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రారంభం నుంచే మెడికవర్ హాస్పిటల్స్ 24 గంటల పాటు నిరంతరంగా పనిచేసే ఎమర్జెన్సీ రూమ్ (ఈఆర్), ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు), రేడియాలజీ సేవలను సమర్థవంతంగా అందిస్తూ, అత్యవసర రోగులకు ఆలస్యం లేకుండా వేగవంతమైన చికిత్సను అందిస్తోందని సోమవారం వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సెంటర్ హెడ్ నమ్రత అన్నారు. హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగం రౌండ్-ది-క్లాక్ సేవలతో అనుభవజ్ఞులైన ఎమర్జెన్సీ వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో పనిచేస్తోందని, ట్రామా, గుండెపోటు, స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వంటి అత్యవసర కేసులను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రియాజ్ విధానాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఐసీయూ విభాగం ఆధునిక వెంటిలేటర్లు, నిరంతర మానిటరింగ్ వ్యవస్థలు, ప్రాణాధార పరికరాలతో సన్నద్ధంగా ఉండి, అనుభవజ్ఞులైన ఇంటెన్సివిస్టులు, క్రిటికల్ కేర్ సిబ్బంది ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందిస్తోందని వెల్లడించారు. అదనంగా రేడియాలజీ విభాగం 24 గంటల పాటు సీటీ అండ్ ఎంఆర్ఐ స్కాన్లు, డిజిటల్ ఎక్స్-రేలు, అల్ట్రాసౌండ్ వంటి వేగవంతమైన నిర్ధారణ సేవలను అందిస్తూ, వైద్యులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేలా సహకరిస్తోందని వివరించారు. ఎమర్జెన్సీ, ఐసీయూ, రేడియాలజీ విభాగాల మధ్య సమన్వయం మెడికవర్ హాస్పిటల్స్ ప్రధాన బలంగా నిలుస్తుందని, దీని ద్వారా నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడంతో పాటు రోగుల ఆరోగ్య ఫలితాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ డాక్టర్ లక్ష్మీ దీపక్, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ డాక్టర్ శాలిని, కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ లు దినేష్, శుష్మ ప్రియాంక, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ సుషాంత్, మెడికల్ హెడ్ డాక్టర్ అనిత, సెంటర్ హెడ్ నమ్రత పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం భారీ మెజార్టీ తో గెలిపిద్దాం

- 14వ వార్డు ప్రజల గెలుపు దిశగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచన్ పల్లి జ్యోతి సురేష్

- ఆదరిస్తున్న వార్డు ప్రజలు ప్రచారంలో ముందంజ



లోకల్ గైడ్ తెలంగాణ, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రతిష్టాత్మకంగా లోని వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు ఓట్లు వేస్తామని ప్రజలు బహిరంగంగా ప్రకటించారు. ఇంటింటా ప్రచారం విస్తృతంగా చేశారు, 14వ వార్డులో గెలుపు కోసం వార్డు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తానని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో పలు పార్టీ ల అభ్యర్థుల నుంచి పోటీ చేసిన కౌన్సిలర్లను ఈ ఎన్నికల్లో ఓడిస్తామని వార్డు ప్రజలు కంకణం కట్టుకొని గెలుపు కోసం పనిచేస్తామన్నారు.ఈ వార్డులో కొత్త నాయకత్వాన్ని ఈ ఎన్నికల్లో గెలిపిస్తామని వార్డు ప్రజలు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు.14వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మంచన్ పల్లి జ్యోతి సురేష్ అభ్యర్థికి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరికీ తెలియజేశారు. ఆమెకు ఈ ప్రచారంలో తిరుగులేని ప్రజలు అందరూ తండోపతండాలుగా తరలివస్తున్నారు. కారు గుర్తుకే మన ఓటు అని వార్డులో విస్తృతంగా నినాదాలు చేశారు. ఆయన వార్డులో పర్యటించిన సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వార్డు ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి ఎల్లవేళలా మీకు నా సేవ చేస్తానని మాట ఇస్తున్నాను. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని తమ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను. 14వ వార్డు ప్రజలు ఖరాఖండిగా వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచన్ పల్లి జ్యోతి సురేష్ ప్రచారం ఎవ్వరు అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఎక్కడ చూసినా కూడా వ వార్డులో ప్రచారం పలు పార్టీలకు చుక్కలు చూపిస్తానన్నారు . ఆయన గెలుపు 14వ వార్డులో గెలుపు ఖాయమని అందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. ప్రజల కోసం ప్రజల మనిషిగా బిఆర్ఎస్ పార్టీ సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు కష్టసుఖాలు తెలుసుకొని అందరికీ సమన్యాయం చేస్తానని ప్రజలకు మాట ఇస్తున్నాను. మా వార్డు ప్రజలకు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతానని అభివృద్ధి పథంలో ముందుకెళ్తానని ప్రజలు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నాను...ఈ సందర్భంగా కార్యకర్తలు మద్దతుదారులు డప్పు మోతల మధ్య ర్యాలీ నిర్వహించగా మహిళలు అభ్యర్థికి మద్దతు పలుకుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. తనని గెలిపిస్తే మాజీ ఎమ్మెల్యే ఆనంద్, సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అభ్యర్థి తెలిపారు.

## నిట్ లో ఈవీ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌పై అవగాహన సదస్సు

వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి.....వెల్లడి



కాజీపేట/హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ (నిట్)లోని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ (క్రిఫ్), హియోకి ఇండియా సహకారంతో, వాస్టెక్ టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ అండ్ ఎక్స్‌పో పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లక్ష్యం ఎలక్ట్రిక్ వాహనాల పవర్ యూనిట్ల సురక్షిత పనితీరు, సామర్థ్యం, దీర్ఘకాలిక వినియోగాన్ని నిర్ధారించడంలో బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ లోని ఆధునిక సాంకేతిక నిర్మాణం, భద్రతా ప్రోటోకాళ్ల ప్రాధాన్యతను వివరించడం. ముఖ్యంగా థర్మల్ మేనేజ్‌మెంట్, ఓవర్ వోల్టేజ్, ఓవర్ కరెంట్, ఓవర్ చార్జ్ రక్షణ, స్టేట్ ఆఫ్ చార్జ్, డెప్త్ ఆఫ్ డిశ్చార్జ్, పూర్తి చార్జ్‌డిశ్చార్జ్ సైకిల్స్ నిర్వహణ, వాహన భద్రత వంటి అంశాలపై మేధస్సుతో కూడిన, సమర్థవంతమైన బ్యాటరీ మానిటరింగ్ వ్యవస్థల రూప కల్పనకు అవసరమైన నైపుణ్యాలను అభ్యాసకులకు అందించడం.హియోకి నిపుణులు సాంకేతిక సెషన్లను నిర్వహిస్తూ ముఖ్య అంశాలపై లోతైన విశ్లేషణలతో కూడిన ప్రసంగాలు అందించారు. నెమ్మదిగా బ్యాటరీ చార్జింగ్ కోసం ఉపయోగించే కన్వర్టర్ల పనితీరు విశ్లేషణ (మొత్తం హార్మోనిక్ డిస్టర్షన్, పవర్ ఫ్యాక్టర్, కరెంట్ రిపుల్, థర్మల్ విశ్లేషణ), వేగవంతమైన బ్యాటరీ చార్జింగ్ కోసం కన్వర్టర్ల పనితీరు విశ్లేషణ (కరెంట్ రిపుల్, థర్మల్ విశ్లేషణ)బ్యాటరీలు, సూపర్ కెపాసిటర్ల కోసం కాన్స్టెంట్ కరెంట్, కాన్స్టెంట్ వోల్టేజ్ చార్జింగ్‌కు సంబంధించిన కంట్రోలర్ డిజైన్, బ్యాటరీ, పవర్ కన్వర్టర్ పరీక్షల కోసం హియోకి ఆధునిక కొలత పరిష్కారాలు, సాంకేతిక సెషన్ల అనంతరం పరికరాల ప్రత్యక్ష ప్రదర్శన, క్రిఫ్ సదుపాయాల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలోని అత్యాధునిక పరిశోధనా మౌలిక సదుపాయాలను పాల్గొన్నవారికి పరిచయం చేశారు.ఈ కార్యక్రమాన్ని వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించి, స్థిరమైన గ్లోబల్ అభివృద్ధి సాధనలో పరిశ్రమ, విద్యా సంస్థల సహకారం, పరిశోధన, సాంకేతిక నవోన్నతుల ప్రాముఖ్యతను వివరించారు. క్రిఫ్ అధిపతి ప్రొఫెసర్ ఏ. వీరేష్ బాబు, బహుశాఖ పరిశోధనలు, పరిశ్రమలతో సహకారానికి తోడ్పడే విధంగా అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఉదయ భాస్కర్ ఎం, వి. సుధాకర్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. హియోకి ఇండియా ప్రతినిధులు రాజ్ సాన్, గోల్డెన్ సాన్, హియోకి, వాస్ టెక్ టెక్నాలజీస్ సంస్థలు సంయుక్త పరిశోధన, సామర్థ్య వృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, సాంకేతికాధికారులు డి. రవి కుమార్, జీఎస్ఆర్ సంజీవిని, క్రిఫ్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నిట్ వరంగల్‌తో పాటు సమీప సంస్థల నుంచి 140 మందికి పైగా అధ్యాపకులు, పరిశోధకులు, సాంకేతిక సిబ్బంది హాజరై, ఎలక్ట్రిక్ వాహన సాంకేతికతలు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందని పేర్కొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటేద్దాం భారీ మెజారిటీతో గెలిపిద్దాం

నన్ను గెలిపిస్తే 21వార్డు కు సేవ చేస్తా

- 21వార్డు ప్రజల సహకారంతో గెలుస్తున్నాం - తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో భారీగా నిధులతో అభివృద్ధి- 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రమ్య జ్యోతి శ్రీకాంత్ ను గెలిపించండి.



వికారాబాద్/ లోకల్ గైడ్: వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో.సాధ్యం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణం లోని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రమ్య జ్యోతి శ్రీకాంత్ మద్దతుగా ప్రచారం నిర్వహించరు ఆమె కాలనీ ప్రజలు తో మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి బారీగా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కోసం సిఎం రేవంత్ రెడ్డి ఎన్ని నిధులైన ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు, సంక్షేమాలు చేసిందని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమ్య జ్యోతి శ్రీకాంత్ ను గెలిపించండి... 12వ వార్డులో సమస్యలు అన్ని పరిష్కారం చేద్దామన్నారు.కాబట్టి మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాని వార్డు ప్రజలను కోరారు.కాగా అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సి పల్ అభివృద్ధి జరుగుతుందన్నారు.అభివృద్ధి జరగాలంటే ఎంఐ జి కాలనీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిట్ లో ఈవీ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌పై అవగాహన సదస్సు

వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి.....వెల్లడి

కాజీపేట/హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 09(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ (నిట్)లోని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ (క్రిఫ్), హియోకి ఇండియా సహకారంతో, వాస్టెక్ టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ అండ్ ఎక్స్‌పో పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లక్ష్యం ఎలక్ట్రిక్ వాహనాల పవర్ యూనిట్ల సురక్షిత పనితీరు, సామర్థ్యం, దీర్ఘకాలిక వినియోగాన్ని నిర్ధారించడంలో బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ లోని ఆధునిక సాంకేతిక నిర్మాణం, భద్రతా ప్రోటోకాళ్ల ప్రాధాన్యతను వివరించడం. ముఖ్యంగా థర్మల్ మేనేజ్‌మెంట్, ఓవర్ వోల్టేజ్, ఓవర్ కరెంట్, ఓవర్ చార్జ్ రక్షణ, స్టేట్ ఆఫ్ చార్జ్, డెప్త్ ఆఫ్ డిశ్చార్జ్, పూర్తి చార్జ్‌డిశ్చార్జ్ సైకిల్స్ నిర్వహణ, వాహన భద్రత వంటి అంశాలపై మేధస్సుతో కూడిన, సమర్థవంతమైన బ్యాటరీ మానిటరింగ్ వ్యవస్థల రూప కల్పనకు అవసరమైన నైపుణ్యాలను అభ్యాసకులకు అందించడం.హియోకి నిపుణులు సాంకేతిక సెషన్లను నిర్వహిస్తూ ముఖ్య అంశాలపై లోతైన విశ్లేషణలతో కూడిన ప్రసంగాలు అందించారు. నెమ్మదిగా బ్యాటరీ చార్జింగ్ కోసం ఉపయోగించే కన్వర్టర్ల పనితీరు విశ్లేషణ (మొత్తం హార్మోనిక్ డిస్టర్షన్, పవర్ ఫ్యాక్టర్, కరెంట్ రిపుల్, థర్మల్ విశ్లేషణ), వేగవంతమైన బ్యాటరీ చార్జింగ్ కోసం కన్వర్టర్ల పనితీరు విశ్లేషణ (కరెంట్ రిపుల్, థర్మల్ విశ్లేషణ)బ్యాటరీలు, సూపర్ కెపాసిటర్ల కోసం కాన్స్టెంట్ కరెంట్, కాన్స్టెంట్ వోల్టేజ్ చార్జింగ్‌కు సంబంధించిన కంట్రోలర్ డిజైన్, బ్యాటరీ, పవర్ కన్వర్టర్ పరీక్షల కోసం హియోకి ఆధునిక కొలత పరిష్కారాలు, సాంకేతిక సెషన్ల అనంతరం పరికరాల ప్రత్యక్ష ప్రదర్శన, క్రిఫ్ సదుపాయాల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలోని అత్యాధునిక పరిశోధనా మౌలిక సదుపాయాలను పాల్గొన్నవారికి పరిచయం చేశారు.ఈ కార్యక్రమాన్ని వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించి, స్థిరమైన గ్లోబల్ అభివృద్ధి సాధనలో పరిశ్రమ, విద్యా సంస్థల సహకారం, పరిశోధన, సాంకేతిక నవోన్నతుల ప్రాముఖ్యతను వివరించారు. క్రిఫ్ అధిపతి ప్రొఫెసర్ ఏ. వీరేష్ బాబు, బహుశాఖ పరిశోధనలు, పరిశ్రమలతో సహకారానికి తోడ్పడే విధంగా అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఉదయ భాస్కర్ ఎం, వి. సుధాకర్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. హియోకి ఇండియా ప్రతినిధులు రాజ్ సాన్, గోల్డెన్ సాన్, హియోకి, వాస్ టెక్ టెక్నాలజీస్ సంస్థలు సంయుక్త పరిశోధన, సామర్థ్య వృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, సాంకేతికాధికారులు డి. రవి కుమార్, జీఎస్ఆర్ సంజీవిని, క్రిఫ్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నిట్ వరంగల్‌తో పాటు సమీప సంస్థల నుంచి 140 మందికి పైగా అధ్యాపకులు, పరిశోధకులు, సాంకేతిక సిబ్బంది హాజరై, ఎలక్ట్రిక్ వాహన సాంకేతికతలు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందని పేర్కొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం.. కాటం అనిత ప్రచారం..

: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నుంచి 6 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాటం అనిత సోమవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ కూడా ఒకసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు.తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె చెప్పారు.వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మండల పట్టణ నాయకులు యూత్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీతికి, నిజాయితీకి, ధర్మానికి,అధర్మానికి, జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి.. ఎమ్మెల్యే జిఎంఆర్

నీతికి నిజాయితీకి ధర్మానికి అధర్మానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారందేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మోటర్ ర్యాలీలో ఎమ్మెల్యే తో పాటు పెద్ద ఎత్తున దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజానీకం పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... దేవరకద్ర మున్సిపాలిటీలో నీతికి - నిజాయితీకి, ధర్మానికి - అధర్మానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజానీకానికిఆయన పిలుపునిచ్చారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, అభివృద్ధిలో భాగ్యస్వాములు కావాలని, అభివృద్ధికి అండగా ఉండాలని దేవరకద్ర మునిసిపాలిటీ ప్రజానీకాన్ని ఆయన కోరారు.దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ లోని 12కు, 12 స్థానాలు గెలుచుకుని దేవరకద్ర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, కిషన్ రావు, మార్కెట్ చైర్మన్ కథలయ్య, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరక్ అలీ, కొండ గోవర్ధన్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, అమృత వర్మ, వెంకటేష్, బాలస్వామి, రాంపండు, రామాంజనేయులు, అర్జున్ చారి, చంద్రశేఖర్ రెడ్డి శేఖర్ జవహర్, ఆది హనుమంత్ రెడ్డి, జమీల్, శంకర్, పోటీ చేసే అభ్యర్థులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తం.. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి..

చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...

ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి కైవసం చేసుకోవడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే, అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేద్దామని ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజానీకానికి ఎమ్మెల్యే జియంఆర్ పిలుపునిచ్చారు.దేవరకద్ర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దేవరకద్ర మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశామని ఆయన అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలలోకి వెళ్తే, ప్రతి ఒక్కరూ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని, అందుకే మరోసారి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ప్రజలల్లో ప్రజా ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి, ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి లు చీకటి ఒప్పందం చేసుకున్నారని, రేపు జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఓటుతో ప్రజలే బుద్ధి చెప్తారని, మీరేన్ని కుట్రలు చేసిన ప్రజల ఆశీర్వాదంతో దేవరకద్ర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే జియంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనారిటీ నాయకులు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499